అక్రమ అరెస్టులను ఖండించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మధ్యాహ్న భోజన పథకం కార్మికులను శుక్రవారం నల్లగొండ డీఈవో కార్యాలయం ముందు ధర్నా చేయడానికి వెళుతున్న వారిని చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చే వేతనానికి అదనంగా 2000 పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి 18 నెలలు దాటినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రకటించిన తేదీ నుండి ఈరోజు వరకు ఎరియర్స్‌తో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మేడి హంస, మేడి లలిత, అవిశెట్టి సత్తమ్మ, జయమ్మ, లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అమలు చేస్తున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వేను జిల్లా విద్యాశాఖ అధికారి బీ. బిక్షపతి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిగూడెంలో శుక్రవారం పరిశీలించారు. ఉన్నతి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న పరీక్ష పత్రాలను పరిశీలించి ఉపాధ్యాయులతో మమేకమై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఎలా పెంపొందించాలో తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలలు సమ్మెలో ఉన్నగాని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయురాలు బీ.హిమజ, ఉపాధ్యాయులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ముఖ్యమంత్రి వేతనం పెంచుతున్నట్టు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్‌తో సహా కలిపి చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్(సిఐటియు) పిలుపులో భాగంగా శుక్రవారం నల్లగొండ డిఇఓ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరవధిక సమ్మె- మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు 1000 పాఠశాలల నుండి వంట బంద్ చేసి సమ్మెబాట పట్టారని తెలిపారు. ఇస్తామన్న వేతనానికి పోరాటం చేయవలసిన పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వేతనాల కోసం ఆందోళన పోరాటాలకు పిలుపునివ్వగానే బడ్జెట్ రిలీజ్ చేసినట్లు సర్క్యులర్లు ఇస్తున్నారని, తీరా చూస్తే అవి కార్మికుల ఖాతాలోకి జమ కావడం లేదని పేపర్ వరకే పరిమితమైందని ఇప్పుడు కూడా అదే విధంగా చూపిస్తున్నారని, అధికారుల మోసపూరితమైన మాటలకు మోసపోమని బిల్లులు, వేతనాలు ఖాతాలో జమ అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఎలాంటి పోరాటాల కైనా వెనకాడ బోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ 18 నెలలు ముగిసిన ఇప్పటివరకు అతీగతి లేదని ఏరియర్స్ తో సహా చెల్లించాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీని పెంచాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ పేద వర్గానికి సేవలందించే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపచేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక, అప్పులు తెచ్చి పెట్టలేకనే సమ్మెలోకి వెళ్లవలసి వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి సహకరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే. ఖరీమున్నీసా, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి, మేడి సైదులు, పోలగాని యాదమ్మ, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, పానుగంటి లక్ష్మమ్మ, కిన్నెర సైదమ్మ, దొడ్డి అండాలు, అనుముల అలివేల, వట్టి కోటి అంజమ్మ, రాయించు సైదమ్మ, గీత, కొప్పు మంగమ్మ, బొబ్బలి అండాలు, సునీత, దమయంతి, ఇస్రాం, అలివేలు, మహేశ్వరి, నాగమ్మ, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన

- రూ.101.62 కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం
- 8 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు

నవతెలంగాణ-కట్టంగూర్



మండలంలోని ఐటిపాముల గ్రామంలోని రిజర్వాయర్ సమీపంలో రూ.101.62 కోట్లతో నిర్మించనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ లిఫ్ట్ వల్ల నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాలలోని 11 గ్రామాలలో 8 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఆరు నెలలలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నో దశాబ్దాలుగా ఈ ప్రాంత రైతులు పడుతున్న కష్టాలు తొలగిపోనున్నట్లు పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని నియోజకవర్గ పజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఎస్పీ రామారాజేశ్వరి, గొర్రెల మేకల అభివృద్ధి సంస్థ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, నీటిపారుదల శాఖ సీఈ మురళీధర్, బీఈ అజయ్ కుమార్, ఏఈ సత్యనారాయణ, డీఈ శ్రీనివాస్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు, పిఎసిఎస్ చైర్మెన్ నూక సైదులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ కలెక్టరేట్

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ 26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీమ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 19వ రోజు కొనసాగింది. వంట వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి అనేక రూపాలలో ఆందోళన నిర్వహించినప్పటికీ ప్రభుత్వ స్పందించకపోవడంతో సమ్మె చేయాల్సి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తున్న అంగన్వాడీ సమస్యలపై పరిష్కారానికి సమ్మె చేస్తున్న సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, సలివొజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, ప్రకృతాంబ, మణిరూప, కళ్యాణి, రేణుక ప్రమీల , వాణి, నాగమణి, యాదమ్మ, సముద్రమ్మ , జ్యోతి, సరితా, సునీత తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం 19 రోజులకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. సిఐటియు, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చెప్పటగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారిని స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ అంగన్వాడీలు సమ్మెను యధావిధిగా కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే అంగన్వాడి సంఘాలను పిలిచి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఏఐటీయూసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంగన్వాడీలు పార్వతి, మల్లేశ్వరి, రాధాబాయి, ప్రమీల, అరుణ, స్వరాజ్యం, సైదాబీ, రాణి, వజ్రమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని అంగన్వాడీ ఉద్యోగులను ముందస్తుగా అరెస్టు చేసి విడుదల చేశారు. విడుదల అనంతరం అంగన్వాడి ఉద్యోగులు 19వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.శోభ, కాకుల వరం రజిత, శోభారాణి, సువర్ణ, విజయశ్రీ, లక్ష్మి, సులోచన, అరుణ, రమాదేవి, మంగమ్మ సరళ, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, అంగన్వాడి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెడమ సుమతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీ ల 19వ రోజు సమ్మె లో బాగంగా దేవరకొండ ఐసీడీఎస్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నూనెరామస్వామి, నూనేవెంకటేశ్వర్లు, రాధిక, శోబా, మమత, ధనలక్ష్మి సరిత, జ్యోతి, శంతాబాయి, పద్మ, మహిత, సునంద, సువార్త, అరుణ, జయలక్ష్మి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజా సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీకు చెందిన 200 మంది కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేబడుతున్న కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా వేములపల్లి గ్రామానికి ఇప్పటి వరకు 52 కోట్ల 14 లక్షల 15 వేల 542 రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇరుగు వెంకటయ్య, మాలి ధర్మపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, నాగవెల్లి శంకర్, జడ మట్టయ్య, పుట్టల సైదులు, వల్లపుదాసు కిరణ్, గిరి, షైక్ జావీద్, గుండేబోయిన లక్ష్మయ్య, ఉగ్గే మునిశ్వర్, తోట సైదులు, దైదా జాన్సన్, పగడాల రవి, నకిరేకంటి కిషోర్, పుట్టల పౌల్, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్ర రాఘవరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో నర్ర రాఘవరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పర్యటనకు విచ్చేసిన మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, బీ. జగదీశ్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు అందజేసిన వినతిపత్రంలో నకిరేకల్ నియోజకవర్గంలో ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధి కోసం నరా రాఘవరెడ్డి కృషిచేసిన తీరును ఆ పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రికి నర్ర రాఘవరెడ్డి పేరును నామకరణం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, పింజర్ల సైదులు, నాయకులు మర్రి వెంకటయ్య, ఒంటెపాక వెంకటేశ్వర్లు, చింతపల్లి లూర్దు మారయ్య, చింతపల్లి బయన్న, గడగోజు రవీంద్రచారి, గుడుగుంట్ల రామకృష్ణ, బహు రోజు ఇందిరా, చిన్నబోయిన నాగమణి, వంటపాక కృష్ణ ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనం రూ.21 వేలివ్వాలి

- అక్టోబర్ 8 నుండి నిరవధిక సమ్మె
- కమిషనర్‌కు సమ్మె నోటీసులు అందజేత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ధనిక రాష్ట్రం తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ తరహాలో 21 వేల వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత ఇతర అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుండి చేస్తున్న నిరవధిక సమ్మె నోటీసును శుక్రవారం నల్లగొండ మున్సిపల్ కమిషనర్ రమణాచారికి అందజేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు 13 మున్సిపల్ కార్పొరేషన్‌లు, 142 మున్సిపాలిటీలలో 65 వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ఎమ్ఆర్ ఫిక్స్ పై వివిధ పద్ధతులలో పనులు చేస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి విధులను నిర్వహిస్తూ వివిధ కేటగిరీలలో పనిచేస్తున్నారని, వీరికి పని భద్రత లేదని, సరైన వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ పిఆర్సి కమిషన్ సిఫారసులు చేయబోయే మధ్యంతర భృతి మున్సిపల్ కాంట్రాక్టర్,ఔట్ సోర్సింగ్ వారికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహిళా కార్మికుల కన్వీనర్ పెరిక అంజమ్మ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, కోశాధికారి పాలడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులు జీడిమెట్ల నరసింహ, సహాయ కార్యదర్శి పందుల లింగయ్య ,నక్క సత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



దళిత కుటుంబాలకు 300 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 342 జీఓ ప్రకారం ప్రతి పేద దళిత కుటుంబానికి 101 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా అది సక్రమంగా అమలు జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కాలనీ వాసులకు 300 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, బొడ్డు బాబురావు, మామిడి రాములు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్, కత్తుల యాదయ్య, కోనేటి రాములు, చంద్రగిరి రవికుమార్, జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, పాల లక్ష్మయ్య, సాలయ్య, పోకల ముత్తయ్య,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

'వార్డెన్ డిప్యూటేషన్ రద్దు చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ సంక్షేమ హాస్టల్ సూర్యాపేట జిల్లా నుండి నల్గొండ జిల్లా నిడమారుకు వచ్చిన వార్డెన్ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కమ్మపాటి శంకర్ డిమాండ్ చేశారు. డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలోని సూపర్డెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుండి బదిలీపై వచ్చిన వార్డెన్‌ను తక్షణమే డిప్యూటేషన్ రద్దు చేయడమే కాకుండా ఇన్చార్జిగా ఉన్నటువంటి మూడు హాస్టల్లను కూడా తొలగించాలన్నారు. జిల్లాలోని అన్ని హాస్టల్లో ట్యూటర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వం అందించే మెనూ పాటించకుండా విద్యార్థులకు నాసిరకం భోజనం అందిస్తున్నారని తెలిపారు. ఇంచార్జ్‌గా ఉండటంవల్ల వసతి గృహాలకు వార్డెన్ ఎప్పుడూ వచ్చి పోతరో తెలియదనిఅన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి సూర్య పేట జిల్లా నుండి డిప్యూటేషన్ రాగానే ఆరోగ్య సమస్య పరిష్కారం అయ్యిందా అని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద, మధ్యతరగతి, దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాలపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ నాయకులు ప్రశాంత్, పవన్, సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : ఆరోగ్యం బాగాలేదని బదిలీపై డిప్యూటేషన్‌పై వచ్చిన హాస్టల్ వార్డెన్‌కు అదనపు ఇన్‌చార్జి బాధ్యతలు ఎలా ఇస్తారని, వేంటనే ఇన్‌చార్జి బాధ్యతలు తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, కార్యదర్శి కోరే రమేష్, చందు, సాయి,
యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, లోకేష్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : హెచ్‌డబ్ల్యూఓ అక్రమ డిప్రెషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలోని డీఏవో రాధాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాజు, రవి, ప్రశాంత్, లోకేష్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనమివ్వాలి



మిర్యాలగూడ రూరల్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం19 వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంగతాయారు, గోపిక, జ్యోతి, రషీద, రాజేశ్వరి,లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మండలంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ విచ్చేస్తున్న సందర్భంగా అక్రమంగా ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం భావ్యం కాదని ప్రజలు మేధావులు సామాజిక కార్యకర్తలు ఖండించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్ ఆశా వర్కర్స్ జిల్లా నాయకులు డీ.మహేశ్వరి తెలిపారు.శుక్రవారం వారు అరెస్టు అయిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా నాయకులు జయమ్మ ఇందిరా, పద్మ ,కవిత, రమణమ్మ పాల్గొన్నారు.

వేములపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే



మర్రిగూడ

పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాల్వాయి రామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులు, ఆశా వర్కర్లు విగ్నేశ్వరి, సుజాత, మణెమ్మ, కోటమ్మ, కవిత, దేవకమ్మ, రజిత, రేణుక, గోవర్దన, సరిత తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విధులను బహిష్కరించి నాంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 5వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షురాలు రామవత్ కవిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు ఏద్కుల కవిత, అనిత, లలిత, మమత, యాదమ్మ, శోభ, రేణుక, అలివేలు, ఇందిరమ్మ, అంజమ్మ, అనిత, యశోద, చేన్నమ్మ శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, భీమనపల్లి అరుణ, జాజాల అనిత, పందుల పద్మ, పొనుగోటి సునీత,ధనమ్మ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశంకు ఘన స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్/ చిట్యాల



నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరి హైదరాబాదుకు వస్తున్న నేపథ్యంలో శనివారం నకిరేకల్ నియోజకవర్గానికి చెందిన వేముల వీరేశం అనుచరులు సుమారు 200 వాహనాలలో వెళ్లి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో నాయకులు గాథగోని కొండయ్య, దాసరి వీరార్జున్‌రెడ్డి, చెట్టుపల్లి భాస్కర్, బాచుపల్లి పద్మ, పుట్ట సరిత, చిట్టి



పాక నిర్మల, అవుట నరసయ్య, వలిశెట్టి స్వప్న, భాదిని వెంకటరమణ, కొంచెం సోమయ్య, మాచర్ల యాదగిరి ఉన్నారు.

చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల నుంచి వీరేశంకు స్వాగతం పలకడానికి వెళ్లిన వారిలో మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేష్, పలు గ్రామల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ, జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, అంతటి వెంకటేష్ గౌడ్, బుర్రి రవీందర్ రెడ్డి, సాగర్ల నరేష్, నాయకులు ఏర్పుల పరమెష్, కొసనం అశోక్, ఏద్దులపురి కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ తదితరులు ఉన్నారు.

త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్రీ ఫేస్ కరెంటు నిరంతరంగా ఇవ్వాలని మండలంలోని రాయినిపాలెం రైతులు శుక్రవారం ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామంలో పంట పొలాలకు త్రీఫేస్ కరెంట్ రాకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఇండ్లలో ఉన్న ఎలక్ట్రికల్ సామానులో వోల్టేజ్ కారణంగా కాలిపోతున్నాయన్నారు. పంట పొలాలకు నిరంతరం విద్యుత్ అందకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే నిరంతరాయంగా త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కాకునూరు బసవయ్యగౌడ్, పొలగాని వెంకటేష్‌గౌడ్, రాగిరెడ్డి మోహన్‌రెడ్డి, పోలేపల్లి గోవిందరెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి భాస్కర్, కాకునూరి నరేష్ గౌడ్, తాటికొండ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్ కోరారు. పట్టణంలోని షాబునగర్లో, ఇందిరమ్మ కాలనీలోని మైసమ్మ గుడి ఎదురుగా స్టీల్ బ్యాంకులను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో భర్తన్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్, మెప్మా డీఎంసీ శివాజీ, మెప్మా టిఎంసి బక్కయ్య, కౌన్సిలర్లు సాదినేని స్రవంతి శ్రీనివాస్, ఉదయ భాస్కర్, నాయకులు అమృతం సత్యం, టి జోహార్ బాబు, మెప్మా సీఈవోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, టీఎల్ఎఫ్ ప్రతినిధులు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీల జీతం పెంపుపట్ల హర్షం

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీఎం కేసీఆర్ ఆర్పీలకు జీతం రూ. 2000 పెంచడం పట్ల సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రపటాలకు శుక్రవారం ఆర్పీలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు,మార్కెట్ ఛైర్మెన్ శ్రీధర్ బాబు,బీఆర్ఎస్ పట్టణ ఎన్నికల ఇంఛార్జి కొనతం సత్య నారాయణ రెడ్డి,నియోజక వర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు ఉపేందర్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స శాఖ చైర్మన్ యామిని వీరయ్య,కౌన్సిలర్ భాష, బిఆర్ఎస్ నాయకులు, ఆకారపు వెంకటేశ్వర్లు,రాములు,సుందరయ్య, ఆర్పిలు, సరిత, నాగలక్ష్మి,రమ్య, శివలక్ష్మి, సావిత్ర,తదితరులు పాల్గొన్నారు.

చివరిదాకా సమ్మెను కొనసాగించాలి

నవతెలంగాణ-మునగాల



సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఆశ వర్కర్లు సమ్మెను కొనసాగించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లులక్ష్మీ పిలుపు నిచ్చారు. మునగాలలో సమ్మె చెస్తున్న ఆశ వర్కర్ల శిబిరాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లతో వెట్టిచాకిరి చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాలని సూచించారు. నెలకు రూ.18 వేలు వేతనం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు వుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కా ర్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురా లు జ్యోతి, రైతు సంఘం జిల్లా నాయకు లు దేవరం వెంకటరెడ్డి, విజయలక్ష్మీ వుప్పుల పిచ్చమ్మ పలువురు ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

బీజేపీ హయాంలోనే లైంగిక దాడులు పెరిగాయి

- ధరలు నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ- పెన్‌పహాడ్



రానున్న ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అయ్యేలా చూడాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ కొనసాగుతున్న జీపుజాత శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 19 రోజుల నుండి అంగన్వాడి టీచర్లు, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఆశా వర్కర్ల చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు బిజెపి ఇచ్చిన హామీ తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహిళా బిల్లును ఎన్నికల కోసం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫల అయినాయని అన్నారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగేంతవరకు పోరాడాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలానికి విచ్చేసిన ప్రచార జీపు యాత్రకు మండల సీపీఐ(ఎం) నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేఘన బోయిన సైదమ్మ, ఉపాధ్యక్షురాలు మద్దెల జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ, మంజుల, జానీబేగం, ఆశాల సంఘం జిల్లా కన్వీనర్ నకిరకంటి కవిత, గోవర్ధనమ్మ, రమణ, సుజాత, కనకమ్మ, మధ్యాహ్నం భోజనం కార్మికులు అమని, శ్రావణి, మానస, సరస్వతి, వెంకటమ్మ, సాలమ్మ పాల్గొన్నారు.



మునగాల: మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు. జీపు జాత ప్రచారంలో భాగంగా శుక్రవారం మునగాలలో ఆమె మాట్లాడారు. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదం పొందినప్పటికీ.. ఈ రిజర్వేషన్లు 2024లో జరిగే ఎన్నికల్లో అమలు జరుపబమని చెప్పటం మహిళలను మోసం చేయటమే అన్నారు. కొత్తగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేద ప్రజలందరికీ వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రం లో జిల్లా మహిళా సంఘం కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, ఎం జ్యోతి, జై విజయలక్ష్మి, రైతు సంఘం రాష్ట్ర కమి టీ సభ్యురాలు కొప్పుల రజిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవవరం వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ పాల్గొన్నారు.

విద్యాసాగర్ రావు సేవ చిరస్మరణీయం

- రామరాజు విద్యాసాగర్ రావు విగ్రహాన్ని

ఆవిష్కరించిన మంత్రి హరీష్

నవతెలంగాణ-అర్వపల్లి



రామరాజు విద్యాసాగర్ రావు తెలంగాణ ఉద్యమకు చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య విద్య ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం వద్ద ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన రామరాజు విద్యాసాగర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇంతకుముందు ఆయన గ్రామంలో ఆయన తల్లిదండ్రుల పేరుపై నూతనంగా నిర్మాణం జరిగిన ఫంక్షన్ హాల్ ప్రారంభించారు ఫంక్షన్ హాల్లో వారి కుటుంబీకులను కలిశారు. శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యు త్రివర్యులు గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బొల్లం మల్లయ్య యాదవ్ జెడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ ఏ సి ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి తిరుమల మార్కెట్ కమిటీచైర్మన్ పాల్వాయి స్రవంతి సతీష్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు వివిధశాఖలు అధికారులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు

నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులు భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడీయాల రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని జెర్రిపోతుల గూడెం జెడ్పిఎస్ పాఠశాలలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ యూత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విజేతలైన సీనియర్ ప్రధమ బహుమతి హేమ శ్రీ టెన్త్ క్లాస్ ద్వితీయ బహుమతి దాసరి మువ్వశ్రీ టెన్త్ క్లాస్ జూనియర్స్ ప్రధమ బహుమతి షేక్ భూతులు బుస్రా ద్వితీయ బహుమతి షేక్ నజియా లకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం గడ్డం కృష్ణారెడ్డి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బొల్లేపల్లి పాపయ్య రెడ పంగు వెంకటేశ్వర్లు భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు షేక్ జావీద్ ఉపాధ్యాయులు రవికుమార్ శ్రీనివాస్ నాగరాజు ధనమూర్తి నరసింహారావు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో పొలిటికల్ వార్..!

- ఎన్నికల హడావుడి.. ఊహాగానాలతో ప్రజల్లో అయోమయం
- ఖర్చు లేకుండా.. ప్రచారానికి సోషల్ మీడియాపై పార్టీల దృష్టి

నవతెలంగాణ-సూర్యాపేట

గత ఎన్నికల కంటే కూడా ఈసారి ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల హడావుడి చురుగ్గా సాగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు చిన్న చితక పార్టీలు కూడా సోషల్ మీడియా నే ఆయుధంగా చేసుకుంటూ ప్రజల్లోకి దూసుకెళ్తున్నాయి. ప్రత్యర్థులు ఏ చిన్న పొరపాటు చేసినా నెటిజన్లు ఉతికి ఆరేస్తున్నారు. రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆయా పార్టీల శ్రేణుల పోస్టులతో సోషల్ మీడియాలో యుద్ధ వాతావరణం నెలకొంది.బిఆర్ఎస్ పార్టీ అధికారికంగా అభ్యర్థులను ప్రకటించడం ప్రధాన పక్షాల అభ్యర్థులు ఖరారు కాక పోవడం వంటి పరిణామాలతో పాటు రకరకాల ఊహాగానాలతో ప్రజలను సోషల్ మీడియా అయోమయానికి గురిచేస్తుంది. మరోవైపు ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియాను అధికంగా వినియోగించు కోవాలని పార్టీ అధిష్టానం తో పాటు అభ్యర్థులు శ్రేణులకు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారంపై నియంత్రణ లేకుంటే ఎదురయ్యే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాజకీయాలు జిల్లాలో సెగ పుట్టిస్తున్నాయి. ఏదైనా పొరపాటున మాట్లాడిన సోషల్ మీడియా కు దొరికిన నెటిజన్లు బాది పడేస్తున్నారు. రాజకీయ నాయకులు, అభ్యర్థులు, వివిధ పార్టీల వర్గాలు సోషల్ మీడియాలో పలు రకాల పోస్టులతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు సోషల్ మీడియాలో ఒకరినొకరు విమర్శలు గుప్పించు కుంటున్నారు. ఇందులో భాగంగానే ప్రత్యేక యాప్ లను రూపకల్పన చేసి ప్రత్యర్థులకు కౌంటర్ లు ఇస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా సోషల్ మీడియా ద్వారా ఆయా పార్టీలు పోటాపోటీగా పోస్ట్ చేసుకుంటున్నారు. మైకుల ద్వారా గతంలో ప్రచారం చేసిన వాటితో పాటు ర్యాలీలు, సభలు, సమావేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. రాజకీయంగా ఉత్సాహంగా ఉన్న యువతకు సోషల్ మీడియా బాధ్యతలు అప్ప చెపుతున్నారు. దీని ద్వారా అనేక కామెంట్లు, పోస్టులు చేయడమే కాకుండా గెలుపోటములపై కూడా పోలింగ్ నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి తన ఫేస్బుక్



ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు తదితర వాటిని ప్రజలతో పంచుకు%శీ%తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన సోషల్ మీడియాను పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. అదేవిధంగా ఆయన అనుచరులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియా ద్వారా జగదీశ్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజల అభిప్రాయాలను సేకరించి వాట్సాప్, ఫేస్ బుక్ లో పెడుతున్నారు. ప్రధానంగా బిజెపి పార్టీ మాత్రం జగదీష్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ పోస్టులు చేస్తుంది. నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని అభివృద్ధి పత్రికా ప్రకటనలకె పరిమితమైందని విమర్శిస్తున్నారు. దీనికి కౌంటర్ గా అధికార పార్టీ నాయకులు మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధిని ఫోటోల ద్వారా పోస్ట్ లు చేస్తూ సమాధానం ఇస్తున్నారు. ప్రధానంగా వీరిరువురి మధ్య "సోషల్ వారు" నడుస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్రెడ్డి ల మధ్య టికెట్ వార్ నడుస్తుంది. ఆయా వర్గాల మధ్య టికెట్ తమ నాయకుడికి దక్కిందంటూ పోస్ట్ చేసుకుంటున్నారు. అదేవిధంగా మరికొందరు జగదీశ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, పటేల్ రమేష్రెడ్డి ల ఫోటోలను పెట్టి ఇందులో గెలుపు ఎవరిది అని ఓటింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఎవరికి ఓట్లు తక్కువ వచ్చిన తక్షణమే ఆయా అభ్యర్థి వర్గం మరో పోస్ట్ ను ఏర్పాటు చేసి ఇందులో ఎవరు ఎమ్మెల్యేగా గెలుస్తారని తిరిగి పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ కు చెందిన అనుచరులు, అభిమానులు కూడా సోషల్ మీడియా ను విస్తృతంగా వినియోగిస్తున్నారు.బిసి వాదాన్ని తెరపైకి తెస్తూ జానయ్య ఎమ్మెల్యే గా పోటీ చేస్తాడంటూ పోస్టింగ్ లు పెడుతున్నారు. అదేవిధంగా మండలాల వారీగా వాట్సాప్ గ్రూప్ లో ఏర్పాటు చేసుకొని ప్రచార ఆయుధాలు గా మార్చుకుంటున్నారు. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో కాంగ్రెస్ టికెట్ విషయంలో సోషల్ మీడియాలో గందరగోళం నెలకొంది. టికెట్ ఆశిస్తున్న వారు టికెట్ తమకే వచ్చిందంటూ చేస్తున్న పోస్టులు అటు ప్రజలను ఇటు నాయకులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ఈ రెండు నియోజకవర్గాలలో అభ్యర్థుల ఖరారుపై బెట్టింగ్ లు కూడా నడుస్తున్నాయి. ప్రధానంగా ఇక్కడ టిక్కెట్ ఆశిస్తున్న వారు సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకుంటున్నారు. దీని ద్వారానే ప్రజల్లోకి ప్రచారం ద్వారా వెళు తున్నారు.ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రత్యర్థుల మధ్య నడుస్తున్న సంభాషణలు కామెంట్ల రూపంలో వాట్సాప్ గ్రూప్ లలో పోస్టులు చేయడమే కాకుండా సోషల్ మీడియాలో నెటిజన్ల సహనాన్ని పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలమైన వారితో పోస్టులు పెట్టిస్తూ గ్లోబల్ ప్రచారానికి కూడా తెరలేపుతున్నారు. పార్టీకి అనుకూలంగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం అతిగా ప్రచారాన్ని కల్పిస్తున్నారు. ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రచారంపై నియంత్రణ లేకుంటే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని పలు పార్టీలకు చెందిన నాయకులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా వీటిపై ఉక్కు పాదం మోపి పోస్టుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి, పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సామాన్యులకు తప్పని ఈ-కేవైసీ తిప్పలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్క్ వద్దగల మీ సేవా కేంద్రం లో శుక్రవారం ఆధార్ ఈకేవైసీ కోసం ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసిన కనీసం ఈకేవైసీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు కోసం రేషన్ కార్డులో నమోదైన కుటుంబ సభ్యుల మొత్తం జనాభాని ఈ కేవైసీ చేయాలని నిబంధనలను ఉండడంతో, గత నెలరోజుల నుంచి ఇదే ఇబ్బందులు జరుగుతున్నాయని, నెట్ వర్క్ ప్రాబ్లంతో కొంతమంది, హాస్టల్లో చదివే విద్యార్థుల కోసం ఆధార్ లింకు, తంబునెయిల్, ఆధార్ అప్ గ్రేడేషన్ కోసం వస్తున్న ప్రజల ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసిన పని జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా రావడంతో అందరినీ బయటికి నెట్టి గేట్లు వేయడంతో ప్రజలు ఒకరి మీద ఒకరు తోచుకొని, కొంతమంది ఏకంగా గేట్లు ఎక్కి లోపటికి దూకడంతో భయాందోళన వాతావరణం చోటుచేసుకుంది. సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలను పట్టించుకోకుండా సిబ్బంది కాలయాపన చేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సేవ కేంద్రంలో ఆధార్ కౌంటర్లను పెంచి సామాన్య ప్రజల బాధలు తీరే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ జనరల్ అండ్ నిధుల తో 16 వార్డులో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన నూతన సిసి రోడ్డు పనులకు, 15వ వార్డులో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు కు శంకుస్థాపన కార్యక్రమాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పద్మ మధు, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ లు షఫీ, కోట మధు, పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, బుడిగం నరేష్, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోపై సీఈఓకు ఫిర్యాదు

నవతెలంగాణ-హుజూర్ నగర్

హుజూర్ నగర్ మండల పరిధిలో వివిధ నిధులకు సంబంధించిన ఖర్చులు పనులకు సంబంధించిన ఉత్తర్వులు కాపీలు ఇవ్వాలని ఎంపీడీవోను అడిగితే ఇవ్వటం లేదని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ జిల్లా పరిషత్ సీఈఓ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు మండల పరిధిలో సాధారణ నిధులు నుండి చేసే ఖర్చులు ముందస్తుగా ఎంపీపీ అనుమతి తీసుకోవలసి ఉండగా అటువంటిది ఏమీ లేకుండా ఖర్చు చేస్తున్నారని ఎంపీడీవో పై విచారణ తగు చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి గారి ఆదేశాల మేరకు మహిళ అభివృద్ధి శాఖ సఖి సెంటర్ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని తుమ్మల పెన్పహాడ్ గ్రామం లో బేటి బచావో భేటీ పడావో లింగ నిర్ధారణ పరీక్షల నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి వేముల నరేష్ బృందం. ఈకార్యక్రమంలో సర్పంచ్ యల్లాచారి గంట బిక్షపతి ఈర్ల సాయి పల్స నిర్మల, వేముల శ్రావణ్, నిమ్మది స్రవంతి, మేడి ప్రియదర్శిని ,సిర్పంగి రాధ, మేడి ఇంద్రజ, కళాకారులు మహిళా సాధికారిక అధికారి అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీఆర్‌సీని నియమించి ఐఆర్ ప్రకటించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ఉపాధ్యాయులకు పిఆర్సి నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని టిపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పేరం ముత్తయ్య డిమాండ్ చేశారు టీపిటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని దాచారం, ఏపూర్ ఆత్మకూరు, నసీం పేట కోటపాడు మిద్దనపల్లీ, ఎం కొత్తగూడెం ,రామన్న గూడెం పలు గ్రామాల్లోనీ పాఠశాల ల్లో సభ్యత్వ నమోదు చేశారు. ఉపాధ్యాయ బదిలీలు చేపట్టి నియామకాలను చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సుభాని, మండల అధ్యక్షులు మందాటి అశోక్, ప్రధాన కార్యదర్శి జిల్లా జానయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మేరా మిట్టి మేరా దేశ్' ర్యాలీ

నవతెలంగాణ-చిలుకూరు

అమరుల త్యాగాల గుర్తుగా తపాలా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులను సంస్మరించుకుంటూ స్వతంత్ర సమరయోధుల ఇంటికి వెళ్లి కలుస్తున్న క్రమంలో భాగంగా స్వతంత్ర సమరయోధులైన దొడ్డ నారాయణరావు దొడ్డ పద్మ వారి ఇంటికి వెళ్లి కలిసి మట్టిని సేకరించామని తెలిపారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సబ్ డివిజన పోస్టల్ ఇన్స్పెక్టర్ సందీప్ తపాలా శాఖ అధికారులు సిబ్బంది కోటయ్య మధిన్ గోపమ్మ శ్రీకాంత్ శ్రీనివాసరావు మల్లయ్య అశోకు యాకోబు కిషోర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆధ్వర్యంలో లక్ష్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలోని 14వ వార్డుకు చెందిన టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్యను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సహకారంతో సూర్యాపేట జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించడంతో శుక్రవారం మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో లక్ష్మయ్యను ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విలేకరులు సుధీర్, శ్రీనివాస్, భాస్కర్, రాజు, రాము, గంగాధర్, విజయ్, జోసెఫ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



స్వామినాథన్ మరణం దేశానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక యంవిఎన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో స్వామినాథన్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. 1965 నుండి1985 వరకు హరిత విప్లవాన్నీ కొనసాగించి దేశాన్ని స్వయం సమృద్ధిగా చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్ అని కొనియాడారు.1965 స్వామినాథన్ ఆధ్వర్యంలో హరిత విప్లవం ప్రారంభించారని అన్నారు. వరి, గోధుమల అధికోత్పత్తి వంగడాల వినియోగం ద్వారా విత్తన వినియోగంలో పెను మార్పులు తెచ్చారని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల లోటులో ఉన్నదేశం1985 నాటికి ఎగుమతి చేసే దేశంగా ఎదిగేలా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, మట్టి పెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కొప్పుల రజిత, చిన్నపంగా నరసయ్య, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: స్వామినాథన్ మృతి పట్ల తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాతూరి శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్లో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి మాట్లాడారు. ఆహార అభివృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి చెందేందుకు స్వామినాథన్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కెవిపిఎస్ మండల నాయకులు దొరేపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల సైదులు, గుర్రం ఏసు, కాసాని వెంకన్న, సైదులు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్): భారత హరిత విప్లవ సారథి, వ్యవసాయ శాస్త్రవేత్తడాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో ఎమ్ఎస్ స్వామినాథన్ చిత్రపటానికి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య, నాయకులు కోతి లక్ష్మారెడ్డి, గోలి భాగ్యమ్మ కొల్లు వెంకన్న, రేణిగుంట రవి, ఎడ్ల నవనీత, రేణిగుంట్ల పర్వతాలు, గంపల ధనమ్మ, గరిగంటి బిక్షావమ్మ, చింతపల్లి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: దేశానికే అన్నం పెట్టిన మహనీయుడు ఎంఎస్ స్వామినాథన్ అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ సంతాప సభను నిర్వహించి మాట్లాడారు. భారతదేశంలో హరిత విప్లవ పితామహులుగా స్వామినాథన్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచాల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, దొంగరి సోమయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె లో పాల్గొని మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనం లేకుండా 1000 రూపాయలతో పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి ఈ మధ్యకాలంలో 2000 రూపాయలు పెంచడం జరిగింది. కానీ నాటినుండి నేటి వరకు 8 నెలల వుతున్న ఆ 2000 రూపాయలను అమలు చేయలేదని వారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో గురజాల తిరుపతమ్మ అన్నపూర్ణమ్మ, సింకోజు, గీత ,నాగలక్ష్మి, ధనలక్ష్మి, పుష్ప, కుసుమ పాల్గొన్నారు.



కోదాడరూరల్..

మఠంపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలంటూ మధ్యాహ్నంభోజన కార్మికులు మండలంలోని ఎంఈఓ ఆఫీస్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బాలునాయక్, సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా, పొడిచెట్టి రాము, మధ్యాహ్న భోజన అధ్యక్ష కార్యదర్శులు ఎర్రమల శాంతకుమారి, ధనమ్మ, గోవిందమ్మ, సుంకరమ్మ, మంగమ్మ సాలమ్మ, లచ్చిరాం, గోవిందమ్మ, కుమారి, సోమమ్మ, మాధురి పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఇవ్వాలి

- సబ్ స్టేషన్ ముందు ధర్నా చేసిన రైతులు

నవతెలంగాణ-కోదాడ రూరల్

వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు శుక్రవారం కోదాడ పట్టణకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నా.. రెండు నెలలుగా కరెంటు కోతలు ఎక్కువ అయినాయని తెలిపారు. ఈ సీజన్ ప్రారంభంలో వామపక్షాలు అయినా సీపీఐ , సీపీఐ(ఎం) నాయకులు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ధర్నాలు చేసినప్పుడు 24 గంటల ఒక నెల రోజులు ఇచ్చారని ప్రస్తుతం ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా రామలక్ష్మీపురం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమంతరావు, బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు అన్నెం పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కోటి నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: అష్టకష్టాలు పడి పంటలు సాగు చేసుకునే రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ డిఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డి.ఇ వెంకట కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా



హుజూర్‌నగర్‌టౌన్..

కార్యదర్శి సభ్యులు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటల కరెంటు అందిస్తున్నామని పేపర్లో పదే పదే ప్రకటనలు వస్తున్నారని ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదన్నారు. దీనికి తోడు వచ్చే కరెంటు లోవోల్టేజ్ రావటంతో రైతుల మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని ఈ తరుణంలో సరిపడా నీరు అందకపోతే దిగుబడి పూర్తిగా తగ్గి రైతులు తీవ్ర నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల మురళి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,కెవిపిఎస్ జిల్లా నాయకులు తుమ్మకొమ్మయోన, సిపిఎం సీనియర్ నాయకులు రేపాకుల వెంకన్న, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, పంగ వెంకటి,పంగ కృష్ణ ఉన్నారు.

గ్రీన్ హెల్త్ సర్వీసెస్

108లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

108 వాహనాలపై అత్యవసర సేవలందించడానికి ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు యాదాద్రీ భువనగిరి జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికి సైన్స్ గ్రూపులో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(బైపిసి), పూర్తి చేసి ఏఎన్ఎం చేసినవారు, పదవ తరగతి పూర్తి చేసి ల్యాబ్ టెక్నీషియన్ చేసిన 30 సంవత్సరాలలోపు ఉన్న వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి ట్రైనింగ్ (శిక్షణ కాలం) 45 రోజులు ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 30న మంగళవారం రోజున భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించగలరు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక సెట్ జిరాక్స్ తో రాగలరు. వివరాలకు 9985226582 నంబర్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఆజాద్ కా అమృత్ మహోత్సవం ముగింపు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపాలా శాఖ వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా 'మేరీ మాటి మేరా దేశ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా సూపరింటెండెంట్ కె.రఘునాథ స్వామి అన్నారు. భువనగిరి మండలంలోని బొల్లేపల్లి, మాదారం, సిరివేణికుంట, నాగిరెడ్డి పల్లి, యర్రంబెల్లి గ్రామాల్లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల కుటుంబాలను సందర్శించి, వారు నివసించిన ప్రదేశాలలోని మట్టిని వారి వారసుల నుండి సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచిలు బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరాస్వామి , ఉపసర్పంచ్ సమ్మయ్య, కనుకుంట్ల బాబురావు, ఊదరి వెంకటేష్,ఈరపాక బాలకృష్ణ,ముక్కిడి బాలయ్య గార్లు పిలిప్ బొల్లెపల్లి ఓం ప్రకాష్, కనుకుంట్ల కొండల్, రాజు , తపాలా ఇన్స్పెక్టర్ సిహెచ్ రవి, పోస్టుమాస్టర్ నాగరెడ్డి, కిషోర్ కుమార్, రవీందర్, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి రూ.500 కోట్లు కేటాయించాలి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

అర్థంకా వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయల కేటాయించాలని ఎన్పి.ఆర్.డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి వనం. ఉపేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 9 వ తేదీన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహా ధర్నాను వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో శుక్రవారం మహాధర్నా కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయని అన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని, 2016 చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, ఛైర్మెన్, సభ్యులను నియమించాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న 4016 నుండి 10,000లకు పెన్షన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు గొడుగు దాస్ ఆలేరు నియోజకవర్గ కమిటీ సభ్యులు ఎలగందుల రాములు చింతకింద లక్ష్మి వల్లపాటీ వనిత కటకం బాలరాజు నారం కుమార్ గొడుగు శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల రాకతో కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగే ప్రజాఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, గుంతకండ్ల జగదీష్ రెడ్డిలు హాజరవుతున్న తరుణంలో మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళిత బంధు పథకం అమలులో 30 శాతం కమీషన్ తీసుకొని తుంగతుర్తి శాసనసభ్యులు తన అనుచరులకు కేటాయించడం పట్ల తాము నిరసన వ్యక్తం చేస్తామని ముందస్తు అరెస్టులు చేసినట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ హుస్సేన్, షేక్ అక్బర్, సుంకరి బన్నీ, నాగుల్ మీరా, గద్దెల రాజు ఉన్నారు.

ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతున్న ప్రజల ఆకాంక్షను , ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా. శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలేరు పట్టణంలో రైల్వే గేట్ వద్ద, ఆలేర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలో నాలుగవ రోజు చేరాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే గొంగిడి.సునీత ప్రజల ముందు స్పష్టం చేయాలన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్ నీ నెరవేర్చాలన్నారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు జహంగీర్ మాట్లాడుతూ, ఆలేరు ప్రజల ఆశలను నిరాశపర్చిన ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతను ప్రజలు క్షమించరని, గత నాలుగు రోజులుగా ఆలేరు లో రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ,జరుగుతున్న నిరవధిక ధర్నాల పట్ల ఆలేరు ఎమ్మెల్యే సునీత కనీసం స్పందించకపోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యేగా సమాధానం చెప్పాలన్నారు. ఆలేర్ రెవిన్యూ డివిజన్ పోరాట కమిటీ కన్వీనర్ ,పసుపునూరి. వీరేశం, కో-కన్వీనర్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మోరి గాడి. చంద్రశేఖర్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్,మామిడాల. బిక్ష పతి,సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య మాట్లాడుతూ . అన్ని గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి,కమిటీలు వేస్తూ రెవెన్యూ డివిజన్ ను సాధించడానికి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి,నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు ఎం. డీ . న లీం, న మ్ముద్రాల. శ్రీను, చె క్క. వెంకటేష్,సముద్రాల. సత్యం, మొరిగాడి. శ్రీశైలం, కళ్లేపు. అడవయ్య, ఇక్కిరి. సహదేవ్, తుంగ.కుమార్, చిర బోయిన. రాజయ్య, గడ్డం.నాగరాజు,టంగు టూరు.సర్పంచ్, కట్టా. సమరసింహారెడ్డి,హేమలత, ఎం.ఏ.ఎగ్బాల్,బాంబే రవి,బొడ్డు. ఆంజనేయులు,కళ్లెం .కృష్ణ,నమిలే. అంజి బాబు, పేరపు.రాములు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో పురపాలక సంఘం నిర్మిస్తానన్న హామీని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి నిలబెట్టుకున్నారని, పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పురపాలక సంఘం భవన స్థలంలో కొత్త మున్సిపల్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం , పురపాలక శాఖ ఇటీవల పట్టణాభివృద్ధి కొరకు 15 కోట్ల రూపాయల కేటాయించగా , మూడు కోట్ల రూపాయలు పురపాలక భవన నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి . సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా తేదీ30 శనివారం రోజున భూమిపూజ ముఖ్యఅతిథిగా రానున్నారన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేశం,మాజీ అధ్యక్షులు, మొరిగాడి. వెంకటేష్, గొర్ల కాపర్ల సంఘం డైరెక్టర్ డైరెక్టర్ జలీ. నరసింహులు, ఏఎంసీ , డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఎర్ర. దేవదానం, దాసి.సంతోష్, దయ్యాల. సంపత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తార్ పాష వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇఫ్టు జాతీయ కార్యదర్శి, ముక్తార్ పాష 3వ వర్థంతి పురస్కరించుకొని వరంగల్ లోజరిగే సభ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈసభకు అధిక సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం. నాగరాజ్ , ప్రధాన కార్యదర్శి డి. భాస్కర్, పి. మురళి బి. శ్రిషలం పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. శుక్రవారం ఆశా వర్కర్లు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ నర్సింగ్రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ ,సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, పెద్ద కందుకూరు సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్ ,మండల కమిటీ సభ్యుడు కళ్లే స్వామి ,ఎండి లతీఫ్, మండల కమిటీ అధ్యక్షురాలు తంగడపల్లి అండాలు, ఉపాధ్యక్షులు మంద మంజుల ,కార్యదర్శి బలం శోభ, సహాయ కార్యదర్శి కోశాధికారి సుధ గాని సావిత్రి ,సాంస్కృతిక కార్యదర్శి దొంత మంజుల , మండల కమిటీ నాయకులు కసగోని లలిత, పల్లెపాటి జ్యోతి, రంగ సంతోష, పుష్ప లింగ లక్ష్మి , ధనలక్ష్మి ,స్వప్న ,లత, జయమ్మ, సుజాత, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పట్ల మొండి వైఖరి వీడాలి



సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

అంగన్వాడి ఉద్యోగస్తులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారం రోజులకు పైగా చేస్తున్న ఈ రోజు నాడు ప్రాజెక్టు ఆఫీస్ ముందు వంట వార్పు చేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ల పట్ల మొండివైఖరి వీడి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడి ఉద్యోగస్తులు చేస్తున్న చేస్తున్న పని ప్రభుత్వాలకు తెలుసు కరోనా సమయంలో కూడా ప్రజల ఆరోగ్యాలను కాపాడే దాంట్లో ముఖ్యమైన పాత్ర ఉన్నదని, అలాంటి ఉద్యోగుల అలాంటి అంగన్వాడి ఉద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి ఎందుకని గ్రాడ్యుటి ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని కనీసం వేతనాలు చెల్లించాలని, కోరుతున్న కోరికలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా నాయకులు సునంద, రుక్మిణి, పద్మ, శామల, ప్రమీల, పావని, ధనమ్మ, సత్యలక్ష్మి, లక్ష్మీ లు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో శుక్రవారం ఐసిడిఎస్ కార్యాలయం ముందు, ఆలేరు ఐసిడిఎస్ సెక్టార్ ,అంగన్వాడి టీచర్లు వంటావార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. తమ సమస్యలు సమస్యలు పరిష్కారం చేసి, కనీస వేతనం 26 వేలు ఉద్యోగం పర్మినెంట్ చేయాలని, ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న కోరారు.అంగన్వాడి ఉద్యోగులకు నెల జీతం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుంటే సమర్ధుల పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, సిబిటియు జిల్లా నాయకులు మొరిగాడి.రమేష్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఇక్బాల్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు రాచకొండ.జనార్ధన్ , గడ్డం. నాగరాజు, ఇక్కిరి. శ్రీను, భూష. శ్రీశైలం, సింగిరెడ్డి. నర్సిరెడ్డి, తుంగ. కుమార్, పద్మ ,గంగుల.రామ, సంపూర్ణ ,కళమ్మ , శాంత , శారద ,సరిత ,ఉపేంద్ర, సరిత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల దీక్ష



నవతెలంగాణ-భువనగిరి రూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు టార్చ్ లైట్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.8 వ రోజు మిషన్ భగీరథ కార్మికుల మోకల్లా పైనిల్చొని దీక్షలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి వేళలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు గుర్తింపు కార్డ్ లేక పోలీసులు ఇతరులు అడిగిన కనీసం గుర్తింపు కార్డ్ లేదని తక్షణమే గుర్తింపు కార్డ్ ఇవ్వాలని ,టార్చ్ లైట్ లేక పాము కాట్లకు గురైనారని ప్రమాదాల నుండి కాపాడాలని, సేఫ్టీ మేజర్స్ ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ ఈ సమస్యలపై త్వరలో సమ్మె బాట పట్ట బోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐ టి యు) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు నాయకులు , చంద్ర మౌళి,మైసయ్య ,డి రవి ,మహేష్ , శ్రీకాంత్, సుక్క రాజు ,ఏ వేకటేశ్ ,రాజు ,మహేష్ యాదగిరి, ప్రవీణ్,రాములు సంపత్ కుమార్ రాజు,కర్ణకార్,ప్రశాంత్ సంతోష్ కొండల్ అశోక్,భాస్కర్ ,మహేందర్, జంగయ్య,సురేష్ యాదగిరిలు పాల్గొన్నారు.

గ్రామ సభలో లబ్దిదారులను ఎంపిక చేయాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకా లేక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకా అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో రాజకీయ జోక్యం అరికట్టి గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి పథకాలు అమలయ్యే విధంగా చూడాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ బంధు, గృహలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ నాయకుల జోక్యం పెరిగి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమై అధికారులు ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ ఛైర్మన్ ఏదునూరి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి, సిపిఎం పార్టీ గ్రామకమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, వార్డ్ సభ్యులు గోగు శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, శ్రీరామ్ బాలకృష్ణ, పాల సంఘం చైర్మన్ ఏదునూరి నరేష్ , ఏదునూరి వెంకటేష్, బొల్లేపల్లి అశోక్ , ఎం డి జహంగీర్, బోల్లేపల్లి పరమేష్ ,ముచ్చపతి బాలయ్య ,గంగనబోయిన బాల నరసింహ, బిట్టు సుధాకర్, శాబుద్దిన్, వల్లి, అజ్జు ,గోగు మల్లయ్య,మైలారం శివ,బొల్లెపల్లి కిషన్,రాయపురం శ్రీశైలం,బొమ్మాళి మల్లమ్మ జూపల్లి వెంకటమ్మ లు పాల్గొన్నారు.

బీసీ బంధులో అర్హులను గుర్తించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

సీ బంధు పథకం అర్హులను గుర్తించాలని టీడీపీ మండల అధ్యక్షుడు ఎర్రబోయిన రమేశ్ యాదవ్ కోరారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులందరినీ గుర్తించి, బీసీ బంధు పథకాన్ని పేద వర్గాలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, ఐటిడీపి రాష్ట్ర కార్యదర్శి సిద్ధగోని ధనంజయ్ గౌడ్, భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో బిఆర్ఎస్ పార్టీ ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటన్నారు. బీసీలకు,మైనార్టీలకు ఒక్కరికి అంటే ఒక్కరికి లక్ష రూపాయల రుణాలు అందించిన పరిస్థితి లేదని, ఎప్పుడు ఇస్తారో, బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఆలేరు మండల సభ్యులు సూదగాని.సత్య రాజయ్య, జూకంటి. పౌలు, నల్లమస.తులసయ్య,పిక్క. గణేష్ ,బుగ్గ. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని బిఎస్ తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్ల వెంకట్ రెడ్డి సమి బాయ్ ల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .భువనగిరి మాజీ సింగిల్విండో చర్మెన్ ఎడ్ల సత్తి రెడ్డి హాజరై అన్న ప్రసాద కార్యమాన్ని ప్రాంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్, మోర నర్సి రెడ్డి వార్డు సభ్యుల వళ్ళందస్ పరమేష్ కుమార్ జూపల్లి నర్సింహ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి


నవతెలంగాణ-బీబీనగర్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో ఆయన వారికి సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కొత్త మెనూ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహణ అక్షయపాత్ర కు అప్పజెప్పడానికి చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పు చేసి కార్మికులు విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారని అన్నారు. పాఠశాలలో వంట షెడ్లను, వంట పాత్రలను కల్పించాలని వాటితో పాటు యూనిఫామ్, సామాజిక భద్రత, ప్రమాద బీమా, ఈఎస్ఐ కార్డులు, కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మేకల వరమ్మ ,చెరుకు వసంత, భాషబోయిన లక్ష్మి, పొగాకు పద్మ, ఆలేటి నాగమణి, మద్యల పారిజాత, మాదారం కవిత, గడ్డం దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేలపట్ల చేనేత సహకార సంఘం 50వ మహాసభ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని నేలపట్ల చేనేత సహకార సంఘం 50వ మహాసభ సంఘ అధ్యక్షులు పిల్లలమర్రి శ్రీనివాస్ నేత అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సమావేశంలో 2022-2023 నివేదిక సమర్పించారు. .ప్రభుత్వం నుండి సంఘానికి రావాల్సిన నిధుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్, నేత చేనేత సంఘం కార్యవర్గ సభ్యులు వెంకులు,కృష్ణయ్య రాములు,రమేష్, శ్రీహరి,శ్రీనివాస్,వినోబా,సాలయ్య,మేనేజర్ గుర్రం గోవర్ధన్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనిప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా ఆ సంఘం మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన ధరల కొలుకూలంగా.వారికి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ ,భూలక్ష్మి, జ్యోతి,సరస్వతి, సలమ్మ శివమ్మా, బాగ్యా. కవిత,యాదమ్మ. విజయ, సుజాత, యశోద,పాల్గొన్నారు

భువనగిరి రూరల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు పూర్తిగా తమ బ్యాంక్ ఖాతాలలో వేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఒంటి కాలు పై నిలబడి దండాలు పెడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. . ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ మాట్లాడుతూ నూతనంగా జారీ చేసిన మెనూ ప్రకారం వంటలు చేయాలంటే కనీసం ప్రతి కార్మికునికి రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ నాయకులు నిర్మల, సంధ్య లక్ష్మీ స్వప్న, అనసూర్య అండాలు, వాణి, కృష్ణవేణి, లలిత, సుగుణ లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 416 వ రోజుకు చేరింది ఈ దీక్షకి గుర్రంసిద్ధిరాములు, చల్లూరిచిన్నపోశయ్య కలకుంట్లకొమురయ్య, మారమైయినసోమయ్య కర్నాటిరాజేష్, బందేలయాదగిరి ,కటకంనగేష్, పీర్లపల్లిస్వామి, బొట్టుబాను, కలకట్ల రమేష్, తుంగపోషయ్య, కలకు%శీ%ట్లరమేష్, ఎలగందుల శ్రీనివాస్, లెల్లెపటిపాపిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పెల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్, పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయడం సామాజిక బాధ్యత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పీపల్ పహాడ్ గ్రామనికి చెందిన నిరుపేదలు ఎర్ర ముత్తమ్మరేవెల్లి బుచ్చయ్య లకు చెరి రూ.10,000 చొప్పున 20వేల ఆర్థిక సాయం అల్లాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త,యువకుడు అర్థ వెంకట్ రెడ్డి శుక్రవారం రోజు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఆపదలో ఉన్నవారికి నా వంతు సహాయం చేయడం చాలా గొప్పగా భావిస్తున్నానని చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అల్లాపురం గ్రామ ప్రజలకు చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అశ్విన్ కుమార్ గౌడ్, పరమేష్ నవీన్,నరసింహ,రాజు,గణేష్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కాంగ్రెస్ మండల పార్టీ నూతన అధ్యక్షునిగా మునగాల తుర్కపల్లికి చెందిన తుమ్మల యుగంధర్ రెడ్డి గురువారం ఎన్నికయ్యారు. డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి నియామక పత్రం అందజేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తివంచేనా లేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించి భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని, నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జంగాల కాలనీలో రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు న్యూ శాంతినగర్ బేడ బుడగ జంగాల కాలనీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరుపేదలు ఇండ్లకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు 58, 59 జీవో ప్రకారం స్థానిక అధికారులు ఆర్ఐ నరేంద్ర చారి , సిబ్బందితో పాటు కాలనీలోని ఇండ్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కుండే. సంపత్, వార్డు అధ్యక్షులు వి.బాలయ్య, యూత్ అధ్యక్షులు పల్లె. మహేష్, సుధాకర్, జాషువా, అబ్రహం, అబ్బులు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాయగిరి శివారులోని దీప్తి హోటల్లో అఖిల భారతయాదవ మహాసభ ఆధ్వర్యంలో భువనగిరి మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ తెలిపారు. శుక్రవారం అఖిల భారత యాదవ మహాసభ సమావేశం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షునిగా రాసాల శ్రీశైలం యాదవ్, ప్రధానకార్యదర్శి గా కాసాని వెంకటేష్ యాదవ్ లను ఎన్నికయ్యారు. వారికి సంబంధిత నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ విజయవంతల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్, నరాల బాలయ్య , రాసాల గంగరాజు, రాసాల శ్రీనివాస్ యాదవ్ పురుషోత్తం దండబోయిన మహేష్ యాదవ్, కొత్తపల్లి గణేష్ యాదవ్, మండల యాదవ నాయకుడు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రైతులకు శిక్షణా సదస్సు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం లోని వంగపల్లి రైతు వేదిక లో, శుక్రవారం రైతులకి ధాన్యం నిలువ చేయుట, నిల్వ చేసే సమయంలో ఆశించే చీడ పీడలు వాటి యాజమాన్యం పై రైతులకు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎస్ ఐ పి హెచ్ ఎం)ఆధ్వర్యంలో శిక్షనా సదస్సు నిర్వహించారు. అనంతరం సంస్థ డైరెక్టర్ ఎ. మరియాదాస్ రైతులతో కలిసి సమీపంలో రామజీపేట గ్రామంలో ఉన్న గిడ్డంగులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త పి. జ్యోతి, ఎం ఎ ఓ కే. రాజేష్ కుమార్, సర్పంచ్ కానుగ కవిత , ఎంపీటీసీ మౌనిక, ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎ ఈ ఓ లావణ్య, రైతులు కృష్ణ స్వామి, బాబు, పాల్గొన్నారు.

మోడీ పాలనలో మహిళలకు భద్రత కరువు

- ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5న చలో ఢిల్లీ
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

మోడీ 9 ఏళ్ల పాలనలో దేశంలో మహిళలకు భద్రత కరువైందని మహిళల హక్కులు చట్టాల రక్షణ ఉపాధి కోసం అక్టోబర్ 5వ తేదీన ఐద్వా ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత శుక్రవారం స్థానిక సుందరయ్య నగర్‌కు చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడారు. మోడీ హయంలో దేశ వ్యాప్తంగా మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. దేశంలో ఏదో ఒకచోట ప్రతిరోజు మహిళలపై లైంగికదాడులు జరుగుతున్న మహిళా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళల ఓట్ల కోసమే జిమ్మిక్కులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు తెచ్చిందన్నారు. నిజంగా మహిళల పట్ల చిత్తశుద్ధి





ఉంటే మహిళా బిల్లును ఈ 2024 ఎన్నికల నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. అనేకమంది పేదలు ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవట్లేదున్నారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం పట్టినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి ద్వారా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ను రూ. 500కే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ జాతకు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఏలుగురి జ్యోతి, సుందరయ్య నగర్ మహిళా నాయకులు ఒంటెపాక పార్వతమ్మ,చింత సునీత, కాంపాటి సైదమ్మ, ముక్కెర వెంకటమ్మ, వాలి, అనసూర్య, సరస్వతి, విజయ, ప్రమీల, రావేలా, సైదమ్మ, మంగమ్మ, లక్ష్మమ్మ, లింగమ్మ, పద్మ ప్రజాసంఘాల నాయకులు బత్తుల వెంకన్న మొక్కెర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలి

కోదాడరూరల్ : మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చే ఎన్నికల్లో అయినా అమలు అయ్యేలా చూడాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 5న దేశ రాజధానిఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహించ తలపెట్టిన జీపు జాతా పట్టణానికి వచ్చింది. పట్టణంలోని ఎంఈఓ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆమె మాట్లాడారు. 2014 ఎన్నికల ముందు బిజెపి హామీ ఇచ్చింది తప్ప 9 సంవత్సరాలుగా ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహిళా బిల్లును ఎన్నికల కోసం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. మహిళల హక్కుల రక్షణ భరోసా భద్రత కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా 2021 వ సంవత్సరంలో26046మంది,2022వ సంవత్సరంలో31677 మంది లైంగిక దాడులకు గురయ్యారని అన్నారు.మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎం సైదమ్మ, జ్యోతి, విజయలక్ష్మి, రజిత ,అన్నపూర్ణమ్మ గీత, తదితరులు పాల్గొన్నారు.

ఇదెక్కడి న్యాయం..!

- పేదోడిపై దౌర్జన్యం...పెద్దోడి పై జాలి
- కబ్జాకు గురవుతున్న రోడ్లు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



న్యాయం అందరికి ఒకేలా ఉండాలి. పేదోడికి... ఒక రీతిలో...పెద్దోడికి మరో రితిలో ఉండకూడదు. కానీ మిర్యాలగూడ లో మాత్రం పెద్దోళ్లు ఎన్ని కబ్జాలు చేసిన అధికారులు పట్టించుకోరు. పైగా వారికి వత్తాసు పలుకుతారు. వాళ్ళు రోడ్ల ను ఆక్రమించిన, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించిన వారికి పట్టింపు ఉండదు. ఎందుకంటే.. వారికి పెద్దోళ్ల నుంచి అమీ.. అమీ...అందుతాయి. కానీ పూట గడిపేందుకు...కుటుంబాన్ని పోషించుకునేందుకు రోడ్ల పై తాత్కాలికంగా బండ్లు పెట్టుకుంటే...పోలీసులు, మున్సిపల్ అధికారులు తమ ప్రతాపం చూపిస్తారు. బండ్లలోని సామగ్రి తీసుకెళ్లి రోజంతా తమ చుట్టూ తిప్పించు కుంటారు. ఆ రోజు కూలి గిట్టక ఆ పేదోడు ఆ కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిందే.....కానీ మిర్యాలగూడ లోని సాగర్ రోడ్లలో వెలుస్తున్న షాపింగ్ మాల్స్ నేరుగా రోడ్లను అక్రమించుకుంటున్నారు. సాగర్ రోడ్ల లో డివైడర్లకు రెండు వైపులా 50 అడుగుల రోడ్లు ఉండాలి. కానీ షాపింగా మాల్స్ నిర్వాహకులు 20 అడుగుల దాంబర్ రోడ్డును వదిలేని మిగిలిన 30 అడుగులు రోడ్డును అక్రమించుకుంటున్నారు. మొదటగా చెన్నయ్ షాపింగ్ మాల్ సెట్ బ్యాక్ లేకుండానే భవనం నిర్మించారు. పైగా భవనం ముందు భాగాన 30 అడుగుల రోడ్డు ను అక్రమించుకున్నారు.దానికి ఎదురుగానే ఇప్పుడు నూతనంగా వెలుస్తున్న సీఎంఆర్ కూడా 30 అడుగుల రోడ్డును అక్రమించుకున్నారు. దీనిని చూసిన తానేమీ తక్కువ కాదని అతను కూడా తాజాగా తన షాపుకు ఎదురుగా ఉన్న 30 అడుగుల రోడ్డును ఆక్రమించుకున్నారు. శుక్రవారం పగటి పూట రోడ్డును అడ్డంగా బారికేడ్లు కట్టి రోడ్డును ఆక్రమించుకోవడంతో పట్టణ ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.రోడ్ల అక్రమనతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఉదయం, సాయంత్రం వెళ్లనంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయిన అధికారులు, పోలీసులు పాటించుకోవడం లేదు. అటు నుంచి వెళ్లిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

నా దృష్టికి రాలేదు....కమిషనర్

సాగర్ రోడ్ వెంట షాపింగ్ మాల్స్ వారు రోడ్ అక్రమనపై మా దృష్టికి రాలేదు....మాకు ఎవరు ఫిర్యాదు చేయలేదు. రోడ్ అక్రమిస్తే చర్యలు తీసుకుంటాము. ఇప్పుడే సిబ్బందికి పంపించి చర్యలు తీసుకునేలా చూస్తా.

కేసీఆర్ వచ్చిన తర్వాతనే అభివృద్ధి వేగవంతం

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



60ఏండ్లు వెనుకబడిన రామన్నపేట నియోజకవర్గం సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలో 5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి, చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఆధునీకీకరించిన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీశ్‌రావుతో కలిసి మాట్లాడారు. పనిచేసే శాసనసభ్యులు ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుంది అనేదానికి సాక్ష్యం శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అని అన్నారు.

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో రూ.5 కోట్ల 50 లక్షలతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, చెన్నకేశవ ఆలయ నిర్మాణ పనులకు రూ.2 కోట్ల 50 లక్షలు ముఖ్యమంత్రి మంజూరు చేశారని, మండల కేంద్రంలో రోడ్లు వెడల్పు పనులను 10 కోట్లతో చేపట్టడం చేస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి నాయకత్వంలో వేగంగా సాగుతున్నాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నకిరేకల్ నియోజకవర్గంలో 25 హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి కోట్ల నిధులు ఇచ్చి సంక్షేమ రంగాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. రామన్నపేట చెరువు పూడికతీత పనులకు నిధులు అందించాలని మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావు మరో రూ. 10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమిటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి శాసనసభ్యులు పైళ్ళశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కష్ణారెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ కంచర్ల రామకష్ణారెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివద్ధి సమాఖ్య అధ్యక్షులు దూదిమెట్ల బాలరాజు యాదవ్, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ హర్షవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అమలు చేయని హామీలు కాంగ్రెస్‌వి

- ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నది బీఆర్ఎస్
- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-దేవరకొండ



అమలు చేయని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని ఆ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌తో కలిసి దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలో రూ. 4,20 కోట్లతో నిర్మించిన తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల భవనం ప్రారంభించి, రూ.5 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల, డార్మిటరీ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన, దేవరకొండ పట్టణంలోని పెంచికల్ పహాడ్‌లో గిరిజన యువ కేంద్ర భవనం ప్రారంభం, స్థానిక సాయిబాబా దేవాలయ సమీపం గొల్లగూడెం వరకు రూ.3,80 కోట్లతో నిర్మించే పనులకు శంకుస్థాపన, రూ.1,10 కోట్లతో నిర్మించిన గిరిజన భవనంను ప్రారంభించారు. అనంతరం గిరిజన భవనంలో నిర్వహించిన సభలో మంత్రి సత్యావతి రాథోడ్ మాట్లాడారు. నియోజకవర్గంలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 126 కోట్లతో రోడ్లు హాస్టల్ భవనాలు ప్రహరీ గోడలు గిరిజన భవనాలు నిర్మించినట్లు తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రంలో తెలంగాణలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వేరే పార్టీ నుండి వచ్చిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో పెత్తనం చేయడం పట్ల సీనియర్ నాయకులు రేవంత్‌పై అసమతితో ఉన్నారన్నారు. ఎన్నికల కోసం చాలా మంది వస్తూపోతూ అనేక ఉచిత హామీలను ఇస్తుంటారని ప్రజలు వాటిని నమ్మొద్దన్నారు. గతంలో అనేక రాజకీయ పార్టీలను నాయకులను చూశామని కానీ, పేద ప్రజల గిరిజనుల కోసం పని చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. నియోజకవర్గంలో ఆడ శిశువుల అమ్మకాలను నిర్మూలించి, ఆడపిల్ల పెళ్లి పేదవాడికి భారం కాకూడదని సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి ప్రవేశపెట్టారన్నారు. పేదల అవసరాలు తెలుసుకొని పని చేసే నాయకులకు మరోసారి అవకాశం ఇవ్వాలని, సీఎం కేసీఆర్ రవీంద్ర కుమార్‌ను మీ దగ్గరికి పంపారని వారిని ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రాంత గిరిజనుల కోరిక మేరకు చింతపల్లి మండల కేంద్రంలో 25 లక్షల రూపాయలతో ఐసిడిఎస్ కార్యాలయం, కొండమల్లేపల్లి లో 50 లక్షల తో బంజారా భవనం, కోటి రూపాయలతో గిరిజన భవనములో వంట గదులు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి ,మాధవరం సునీత జనార్దన్‌రావు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, జేసీ శ్రీనివాసులు, డీటీడీవో రాజ్ కుమార్, ఆర్‌సీఓ కే. లక్ష్మయ్య, ఏటిడిఓ రమేష్, ప్రిన్సిపాల్ ఏకుల రఘుపతి, టీవీఎన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయకపోతే గద్దె దించుతాం



- జీఎంపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

యాదవులకు రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేయకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించుతామని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లాలో డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తారని ఆశతో భార్యల మెడలోని తాళిబొట్టులను కుదువబెట్టి అప్పు తెచ్చి ఇప్పటివరకు సూర్యాపేట జిల్లాలో 16,900 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలల తరబడి ఎదురు చూస్తున్న ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య జిల్లా సహాయ కార్యదర్శి వచ్చే వినయ్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు కంచుగొట్ల శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు నాయకులు కడియం లింగయ్య పిల్లి తిరుమలయ్య గుండాల లింగయ్య బోరాజ్ ఐలయ్య మన్యం లింగయ్య పచ్చిపాల వెంకన్న సుధాకర్ బోల్క నాగన్న గొర్ల నాగరాజు అంజయ్య లొడంగి సంజీవరావు మెంతబోయిన గంగయ్య సందయ్య నగిరి శ్రీశైలం బొరాజ్ ఎల్లయ్య నగిరి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి కెసిఆర్ ను గెలిపించాలని తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శ్రీరామ రక్ష అని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్ సిస్టం, బ్రిడ్జి నిర్మాణాలకు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ మేరకు కెసిఆర్ పాలనలో కాళేశ్వరం జలాలతో నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉందని అన్నారు.లక్ష ఇరవై వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు.కేసీఆర్ పాలనలో కరువు లేదు, రెండు పంటలకు నీళ్ల ఇవ్వడం జరుగుతుందని, నాడు కూలీలుగా ఉండే ప్రజలు, నేడు కూలీలు దొరకక ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లా 12 స్థానాలను టిఆర్ఎస్ పార్టీ గెలుచుకోవడం జరుగుతుందని అన్నారు .డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ రబ్బరు బుల్లెట్లు బాష్ప వాయువులకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమకారుడని అలాంటి వ్యక్తి మీకు ఎమ్మెల్యేగా ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. తెలంగాణ ఏ రంగంలో చూసిన ప్రథమ స్థానంలో ఉందని దక్షిణ భారతదేశానికే ధాన్యాగారంగా మారిందని అన్నారు.మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యేగా డాక్టర్ కిషోర్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలన్న 24 గంటల ఉచిత విద్యుత్ అందాల అన్న కారుకు ఓటు వేయాలని మూడు గంటల కరెంటు కావాలన్న వారు కాంగ్రెస్కు ఓటు వేయాలని సూచించారు .అంతకుముందు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 65 సంవత్సరాల కాలంలో రక్తం పారిస్తే గాదరి కిషోర్ కుమార్ నీళ్ల పారిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ శంకరమ్మ కోటిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన బిక్షమయ్య

నవతెలంగాణ-ఆలేరు టౌన్

తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ జేఏసీ నాయకులు రిటైర్డ్ టీచర్ సుంకరి. సత్యనారాయణ,ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆలేరు పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు,బూడిద. బిక్షమయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేశం, గ్రంధాలయాల డైరెక్టర్ ఆడేపు. బాలస్వామి, మోటకొండూరు వైస్, ఎంపీపీ ఇల్లెందుల. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు బాగా తీసుకోవాలని ఐసీడీసీ సూపర్‌వైజర్ టి.శోభారాణి తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని 4,5,6 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరల వల్ల ఐరన్, కూరగాయలు, పండ్లతో ప్రొటీన్స్, విటమిన్స్ బాగా లభిస్తాయన్నారు. జొన్నలు, సజ్జలు, శెనగలు, మొలకెత్తిన గింజలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల పిల్లలకు అన్న ప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పర్విన్, రూహిన్, కె.అయిలమ్మ, ఆయా జయలక్ష్మీ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మొగిలిపాక గ్రామంలో మూడు లక్షల రూపాయల సిడిపి నిధులతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఘాట్ నిర్మాణ పనులకు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి గ్రామ మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి, ఉప సర్పంచ్ నరసింహ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి,పాల సంఘం చైర్మెన్ సత్తయ్య,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ రమేష్, విష్ణు,వార్డు సభ్యులు అనసూర్యసత్య రాములు, ముద్దసాని శకుంతల పాల్గొన్నారు.

రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుల నియామకం

నవతెలంగాణ -మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు దబ్బెటి శైలజ రైతుబంధు సమితి యాదాద్రి జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కృషితో ఆ ఇద్దరు నాయకులను రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా నియమించారు. జంగ శ్రీను బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉద్యమ నాయకునిగా పార్టీలోనే కొనసాగుతున్నారు. గతంలో ఆయన మోత్కూరు ఎంపీటీసీగా కూడా పని చేశారు. దబ్బెటి శైలజ గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయారు. రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల శ్రీను, శైలజ ఎమ్మెల్యే కిశోర్ కుమార్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొల్పుల అమరేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ- వలిగొండరూరల్

విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎం. తుర్కపల్లి గ్రామానికి చెందిన మర్రి రోషయ్య(43) శుక్రవారం ఉదయం కర్రతో కోతులను తరిమే క్రమంలో ప్రమాద వశాత్తు 11 కేవి విద్యుత్ వైర్లు తగిలి అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

కంచు కోటగా... మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ లేదంటే కమ్యూనిస్ట్ పార్టీలకు పట్టం కట్టారు. రైస్‌మిల్ ఇండస్ట్రీలో ఆసియా ఖండంలోనే రెండవస్థానంలో ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు, పెద్ద సంఖ్యలో ఉన్న గిరిజనులు ఇప్పటిదాకా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులనే గెలిపించారు. రెండు పర్యాయాలు టీడీపీ అభ్యర్థి పోటీచేసినప్పటికీ పరాజయం చెందారు. మిర్యాలగూడ నియోజకవర్గం 1952లో పెద్దమునగాల నియోజకవర్గంగా ఉండేది. 1957లో మిర్యాలగూడ నియోజకవర్గంగా ఏర్పడింది. మిర్యాలగూడ నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు మండలాలతో నియోజవర్గం ఉండేది. 2004లో నియోజకవర్గాల పునర్విభజన జరగగా హుజూర్నగర్ కొత్త నియోజకవర్గంగా ఏర్పడగా మిర్యాలగూడ వేములపల్లి మాడుగులపల్లి దామరచర్ల అడవిదేవులపల్లి మండలాలను కలిపి మిర్యాలగూడ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు.



● రెండు పార్టీల మధ్యనే పోరు..! ● కాంగ్రెస్, కమ్యూనిస్టులదే హవా

నవతెలంగాణ-మిర్యాలగూడ

1952 నుండి 2014 వరకు 15సార్లు ఎన్నికలు జరగగా ఎనిమిది సార్లు కాంగ్రెస్, ఐదుసార్లు సీపీఐ(ఎం), రెండుసార్లు పీడీఎఫ్ అభ్యర్థులు గెలుపొందారు. కాంగ్రెస్ నుండి తిప్పన చిన కృష్ణారెడ్డి వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలువగా, ఆయన కుమారుడు తిప్పన విజయసింహారెడ్డి సైతం ఇదే నియోజకవర్గం నుండి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచారు. సీపీఐ(ఎం), నుండి జూలకంటి రంగారెడ్డి కూడా మూడుసార్లు గెలువగా 2009 ఎన్నికల్లో రాష్ట్రంలో ఆ పార్టీ గెలిచిన ఏకైక స్థానం మిర్యాలగూడ కావడం విశేషం. దీంతో జూలకంటి ఆ పార్టీ శాసనసభ పక్ష నేతగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 256 నియోజకవర్గంగా ఉన్న మిర్యాలగూడ తెలంగాణ ఏర్పడ్డాక 88వ నియోజకవర్గంగా ఏర్పడింది.

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పటివరకు మండలాల వారీగా ఓట్ల వివరాలు

మండలం	పీఎస్	మెల్	ఫీమేల్	టిజ	టోటల్
మాడ్గులపల్లి	20	7222	7448	0	14670
వేములపల్లి	25	9665	10183	0	19,848
మిర్యాలగూడ	154	66835	69059	18	1,35912
దామరచర్ల	47	19,026	19084	02	38,112
ఏడిపల్లి.	17	7095	6936	0	14,031

సంవత్సరం	గెలుపొందిన సభ్యుడు	పార్టీ	ప్రత్యర్థి	ప్రత్యర్థి పార్టీ
1962	తిప్పన చిన కృష్ణారెడ్డి	కాంగ్రెస్ పార్టీ	చల్లా సీతారామరెడ్డి	సి.పి.ఎం.
1967	తిప్పన చిన కృష్ణారెడ్డి	కాంగ్రెస్ పార్టీ	చల్లా సీతారామరెడ్డి	సి.పి.ఎం.
1972	తిప్పన చిన కృష్ణారెడ్డి	కాంగ్రెస్ పార్టీ	ఎం.ఎస్.రామయ్య	సి.పి.ఎం.
1978	అరిబండి లక్ష్మీనారాయణ	సి.పి.ఎం.	టి.లింగయ్య	కాంగ్రెస్ పార్టీ
1983	చకిలం శ్రీనివాసరావు	కాంగ్రెస్ పార్టీ	ఏ.లక్ష్మీనారాయణ	సి.పి.ఎం.
1985	అరిబండి లక్ష్మీనారాయణ	సి.పి.ఎం.	జి.చలినమ్మ	కాంగ్రెస్ పార్టీ
1989	తిప్పన విజయ సింహారెడ్డి	కాంగ్రెస్ పార్టీ	అరిబండి లక్ష్మీనారాయణ	సి.పి.ఎం.
1994	జూలకంటి రంగారెడ్డి	సి.పి.ఎం.	తిప్పన విజయ సింహారెడ్డి	కాంగ్రెస్ పార్టీ
1999	రేపాల శ్రీనివాస్	కాంగ్రెస్ పార్టీ	అరుణ సుందరి	తెలుగుదేశం పా
2004	జూలకంటి రంగారెడ్డి	సి.పి.ఎం.	పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి	తెలుగుదేశం పా
2009	జూలకంటి రంగారెడ్డి	సి.పి.ఎం.	టి.గంగాధర్	కాంగ్రెస్ పార్టీ
2014	నల్లమోతు భాస్కర్‌రావు	కాంగ్రెస్	అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి	టీఆర్ఎస్
2018	నల్లమోతు భాస్కర్‌రావు	టీఆర్ఎస్	ఆర్.కృష్ణయ్య	కాంగ్రెస్ పార్టీ

హోరాహోరీపోరులో వంతుల వారి విజయాలు

మిర్యాలగూడ 1952లో పెద్ద మునగాల పేరుతో ద్విసభ నియోజకవర్గంగా ఉన్న సమయంలో జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి వెంకటరామారావు కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్.రెడ్డి పైన 13,641 ఓట్లతో గెలుపొందగా, కాంగ్రెస్ అభ్యర్థి కెవి.రామారావు పీడీఎఫ్ అభ్యర్థి డివి.రావుపై 950 ఓట్లతో గెలుపొందారు. మిర్యాలగూడ నియోజకవర్గంగా ఏర్పడిన పిదప 1957లో జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి సి.వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి డి.ఎస్.రెడ్డిపై గెలుపొందారు. 1962లో కాంగ్రెస్ అభ్యర్థిగా తిప్పన చిన కృష్ణారెడ్డి సీపీఐ అభ్యర్థి చల్లా సీతారాంరెడ్డిపై గెలిచారు. 1967లో సీపీఐ(ఎం),అభ్యర్థిగా పోటీ చేసిన చల్లా సీతారాంరెడ్డిపై రెండోసారి గెలిచారు. 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేసిన తిప్పన చిన కృష్ణారెడ్డి సీపీఎం అభ్యర్థి ఎంఎస్.రామయ్యపై హ్యాట్రిక్ విజయం నమోదు చేశారు. 1978లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎ.లక్ష్మీనారాయణ కాంగ్రెస్‌ఐ అభ్యర్థి టి.లింగయ్యపైన గెలుపొందారు. 1983లో కాంగ్రెస్‌ఐ అభ్యర్థిగా చకిలం శ్రీనివాస్‌రావు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎ.లక్ష్మీనారాయణపైన గెలిచారు. 1985లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా మరోసారి పోటీకి దిగిన ఎ.లక్ష్మీనారాయణ కాంగ్రెస్ అభ్యర్థి జి.చలినమ్మపై గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి తిప్పన విజయసింహారెడ్డి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎ.లక్ష్మీనారాయణరెడ్డిపై గెలిచారు. 1994లో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి టి.విజయసింహారెడ్డిపై గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి రేపాల శ్రీనివాస్ టీడీపీ అభ్యర్థి అరుణ సుందరిపైన గెలువగా, 2004 ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి టీడీపీ అభ్యర్థి పి.చంద్రశేఖర్‌రెడ్డిపై గెలిచారు. 2009 ఎన్నికల్లో సైతం సీపీఐ(ఎం) నుండి జూలకంటి రంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తిరునగరి గంగాధర్‌పై గెలిచారు.

2004 నుంచి 2018 వరకు జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులకు పోలైన ఓట్లు

సం:	పేరు	గెలిచిన ఓట్లు	ప్రత్యర్థికి ఓట్లు
2004	జూలకంటి రంగారెడ్డి	80,769	49,832 పోరెడ్డిచంద్రశేఖర్ రెడ్డి
2009	జూలకంటిరంగారెడ్డి	52,227	47,864 తిరునగర్ గంగధర
2014	ఎన్. బాస్కర్‌రావు.	56,005	62,059 అలగుబెల్లి అమరెందర్ రెడ్డి
2018	ఎన్.భాస్కరరావు.	52,757	83,328 ఆర్.కృష్ణయ్య

2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లమోతు భాస్కర్‌రావు టీఆర్ఎస్ అభ్యర్థి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డిపై గెలుపొందగా, సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మూడో స్థానంలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపధ్యంలో నల్లమోతు భాస్కర్‌రావు టిఆర్ఎస్‌లో చేరగా, అలుగుబెల్లి కాంగ్రెస్‌లో చేరిపోయారు. మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి సైతం టీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం 2018 ముందస్తు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ కృష్ణయ్య పై గెలుపొందారు. తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థిగా భాస్కరరావు మూడోసారి బరిలో దిగనున్నారు. ఇంకా కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అభ్యర్థులను ప్రకటించలేదు.

నకిరేకల్‌లో ఎగిరేది గులాబీ జెండానే

- కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం
- నాడు కూలి కరువైంది.. నేడు కూలీలు కరువయ్యారు..
- నకిరేకల్ బహిరంగ సభలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఉప కోశాధికారి కార్యాలయ భవనం, గ్రంథాలయ భవనాన్ని విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మినిస్టేడీలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదలు సైతం ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అందని ఇల్లు లేదని అభివృద్ధి జరగని గ్రామం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో పనికి పోదామంటే కూలి దొరకలేదని, ప్రస్తుతం కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. దేశంలో అత్యధిక ధాన్యాన్ని పండించేది తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసే జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా అని వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి జిల్లాను అభివద్ధి చేయలేదన్నారు. నాడు పదవుల కోసం కొట్లాడారే తప్ప అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి పదవుల మీద ప్రేమ తప్ప ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. నకిరేకల్‌లో నాడు నిమ్మ మార్కెట్, నల్లగొండలో బత్తాయి మార్కెట్‌ను తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోకుండా ధాన్యం ఇంటికి వచ్చేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు పోతదని, అభివృద్ధి వెనక పడుతుందని చెప్పారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నకిరేకల్‌లో జరుగుతున్న అభివృద్ధి వేగం ఆగకుండా ఉండాలంటే చిరుమర్తిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా 86 స్వయం సహాయక పొదుపు సంఘాలకు రూ. 8.64 కోట్ల చెక్కును అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, గొర్రెల మేకల పెంపకదారుల కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, గాయకుడు ఏపూరి సోమన్న, జెడ్పీటీసీలు మాదా ధనలక్ష్మి నగేష్‌గౌడ్, తరాల బలరాం, ఎంపీపీలు జిల్లా ముత్తులింగం, ఎస్.నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యమందించాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



వైద్యం కోసం వస్తున్న ప్రజలను పలకరించి, సమస్యలు లేకుండా వైద్యం అందించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు డాక్టర్లకు సూచించారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని బంగారుగడ్డలోని సీహెచ్‌సీ హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన ఆయుష్మాన్ భవ...కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వారం వారం ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజుకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే వైద్యం అందించే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నల్లగొండ నుండి అన్ని రంగాలకు సంబంధించిన ప్రత్యేక వైద్యబృందం వస్తుందని తెలిపారు. హాస్పిటల్‌ను సందర్శించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు, డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ కామేశ్వర్, డాక్టర్ సృజ, డాక్టర్ పార్థసారధి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ అపర్ణ నవమి, డాక్టర్ వివేక్, డాక్టర్ గీత పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-రాజాపేట

కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ



పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామరక్ష అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. కాల్వపల్లి గ్రామానికి నాలుగు కోట్ల 80 లక్షలు, హై లెవెల్ బ్రిడ్జికి, చల్లూరు కు మహిళా బిల్డింగ్‌కు 4 లక్షలు బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్లుకు 22 లక్షలు, రేణిగుంటలో పాల భవనానికి4లక్షలు, హెల్త్ సబ్ సెంటర్ కి 20 లక్షలు, నర్సాపూర్ గ్రామానికి గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 5 లక్షలు, పుట్టగూడెం గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, సీసీ రోడ్లకు 4 లక్షలు ,గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, మల్టీపర్పస్ భవానికి 10 లక్షలు, పాముకుంట బీసీ కమ్యూనిటీ హాల్ ఐదు లక్షలు, ఎస్సీ కమిటీ కమ్యూనిటీ హాల్ కు 4లక్షలు, సింగారం కల్వర్టుకు 20 లక్షలు, అశ్వికానకు ఐదు లక్షలు, కొత్తజాల గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు ,జాల గ్రామానికి సీసీ రోడ్డు 4లక్షలు, బీసీ కమ్యూనిటీ హాల్ 4 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 4లక్షలు, అశ్రుఖానాకు ఐదు లక్షలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,గృహలక్ష్మి, బీసీ బంధు ,మైనార్టీ బంధు కేసీఆర్ కిట్టు 24 నాణ్యమైన ఉచిత విద్యుత్ లాంటి పథకాలు టిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్, ఎంపీపీ గొప్పగానే బలమని యాదగిరి గౌడ్ , జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, మదర్ డెయిరీ డైరెక్టర్లు ఆర్కాల గాలి రెడ్డి, చింతలపూరి, వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, విజిలెన్స్ కమిటీ మెంబర్ సందీల భాస్కర్, రైతుబంధు అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ ఈశ్వరమ్మ శ్రీశైలం, బూర్గు భాగ్యమ్మ, నా కీర్తి గోపిరెడ్డి, పంబ కర్ణాకర్, కర్ల కరుణాకర్ రెడ్డి ,గుంటి మధుసూదన్ రెడ్డి ,ధర్మేందర్ సింగ్ ,నరేష్ రెడ్డి, దేవి రాము నాయక్, చెరుకు విజయ, కనకయ్య, నాకీర్తి రాజిరెడ్డి, తిరుమలేష్, జశ్వంత్,రామచంద్ర రెడ్డి, పల్లె సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండలాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీపల్ పహాడ్, అల్లాపురం, పెద్ద కొండూరు, నేలపట్ల, కొయ్యలగూడెం గ్రామాల్లో పర్యటించి సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాల శిలాఫలకాలను ప్రారంభించారు. దాదాపు 5కోట్ల నిధులతో ఈరోజు అభివృద్ధి కార్యక్రమాల పనులు ప్రారంభించి మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలను ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అన్ని అమలుపరుస్తున్నారని ఆయన చెప్పారు.రాష్ట్రంలోని నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గాన్ని ఒక మోడల్ గా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్, సర్పంచులు కళ్లెం శ్రీనివాసరెడ్డి,కాయతి రమేష్ గౌడ్, చౌట వేణుగోపాల్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ యాదగిరి,రాఘవేందర్ గౌడ్,సత్యనారాయణ పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

- ఓటరు జాబితా పరిశీలకురాలు కె.నిర్మల

నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్.

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని ఓటరు జాబితా పరిశీలకురాలు కె. నిర్మల సూచించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఈ.ఆర్.ఓ, ఏ. ఈ. ఆర్.ఓ లతో ఆమె సమావేశమై జిల్లాలో ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పుల దరఖాస్తులపై నాలుగు నియోజక వర్గాలలోని మండలాల వారీగా జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనలో ఎక్కడకూడా ఎలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. చనిపోయిన వారి దరఖాస్తులకు సంభందించిన ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలగా పరిశీలించుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రికార్డులను తప్పక నిర్వహించాలని అన్నారు.



జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

అనంతరం జిల్లా ఎన్నికల అధికారి యస్. వెంకట్రావ్ మాట్లాడుతూ ఫామ్ 6,7,8 దరఖాస్తులకు సంబంధించి మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫామ్ 6 ద్వారా 36247 దరఖాస్తులు అందాయని 33882 పరిశీలించమని మిగిలినవి పరిశీలన చేసి ఆమోదించనున్నట్లు తెలిపారు. అలాగే ఫామ్ 7 ద్వారా 22774 దరఖాస్తులు అందగా 13032 ఆమోదించాని మిగిలిన దరఖాస్తులను పరిశీలన చేసి ఆమోదించడం జరుగుతుందని అదేవిదంగా ఫామ్ 8 ద్వారా 15842 దరఖాస్తులు అందగా 13698 ఆమోదించడం జరిగిందని మిగిలిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే ఆమోదించడం జరుగుతుందని వివరించారు. తుది ఓటరు జాబితాకు ఎలాంటి పొరపాట్లు లేకుండా తిరిగి పరిశీలించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ లు కోదాడ సూర్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మైనార్టీల అభివృద్ధి

- ఆలేరునియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మైనార్టీల అభివృద్ధి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట పట్టణం నుంచి మైనారిటీ సోదరులు సుమారు 70 మంది బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ బీర్ల అయిలయ్య పార్టీలకు, కులామతాలకతీతంగా నిస్వార్థంగా చేస్తున్న సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని చెప్పి, పేద ప్రజల ఓట్లతో రెండు రెండు దపాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పేద ప్రజలను, మైనారిటీలను కనీస గౌరవం, విలువ లేకుండా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కనుగు బాలరాజు గౌడ్, సింగర్తి మల్లేష్, పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు సలాం, మహిముద్, ఇమ్రాన్, కోఆప్షన్ సభ్యులు యాకూబ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ పట్టణ ఉపాధ్యక్షులు ముక్కెర్ల వెంకటేష్ , సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ , బూడిద మధు ,సీనియర్ నాయకులు కరణ్ , ములుగు నరసింహ, రహీమ్, సయ్యద్ , ఈసుఫ్, యూత్ నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ సునీతకు హైకోర్టు జరిమానా అవాస్తవం

- న్యాయవాది ఎంఏ.రహీం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి తెలంగాణా హైకోర్టు జరిమానా విధించిదని చెప్పడం వాస్తవం కాదని, తప్పుడు ఆరోపణలు మాత్రమేనని ఆమె తరపున వాదిస్తున్న న్యాయవాది ఎంఏ రహీం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు న్యాయస్థానం 10 వేల జరిమానా విధించిందని ప్రసార మాధ్యమాల్లో కథనాలు రావడం పై 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ గొంగిడి.సునీతామహేందర్ రెడ్డి ఎన్నికల కమిషన్ కు తన ఆస్తులు వివరాలను అఫిడవిట్‌లో తప్పుగా చూపెట్టారని, ఆలేరు పట్టణానికి చెందిన సాయిని సతీష్ కుమార్ 2019 లో హై కోర్టులో కేసు వేయడం, అతడు చనిపోయిన తరువాత కాంగ్రెస్ పార్టీ కి చెందిన బోరెడ్డి అయోధ్యరెడ్డి అదే కేసులో ఇంప్లిమెంట్ అయ్యి హైకోర్ట్ 10 వేల జరిమానా విధించారని తప్పుడు ప్రచారం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కోర్టులో ఇంకా కేసు నడుస్తున్నా తుదిదశకు రాకున్నా పెండింగ్‌లో ఉన్న కేసు పట్ల అర్ధరహిత ఆరోపణలు చేసి తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు ఖచ్చితంగా పూర్తి ఆస్తుల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేకపోతే స్క్రూటినిలో అనర్హత వేస్తారని తెలుసుకోవాలని,తన క్లయింట్ గొంగిడి సునితమహేందర్ రెడ్డి ఆమె ఆస్తులని గజంతో సహా ఎన్నికల కమిషన్‌కు సమర్పించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు పొంది రెండు పర్యాయాలు ఎంఎల్ఏగా విజయం సాధించిన ఆమె పై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు.. ఎంఎల్ఏ గా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించిన ఆమె ముచ్చట గా మూడవ సారి గెలుపు దిశగా ఉండటంతో ఓర్వలేని ఈ ఆరోపణలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ కి బోరెడ్డి అయోధ్య రెడ్డి ఎంఎల్ఏ గొంగిడి సునితమహేందర్ రెడ్డి పై చేస్తున్న నిరాధారమైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా తప్పుడు ప్రచారం పై కోర్ట్ ఆఫ్ కంటెమ్ట్ తో పాటుగా పరువు నష్టం దావా కూడా అయోధ్యరెడ్డి పై వేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా హై కోర్టు పై పూర్తి విశ్వాసం నమ్మకం తమకు ఉందని కేసును గెలిచి ఎంఎల్ఏ గొంగిడి సునీతమహేందర్ రెడ్డి పై ఆరోపణలు ఆధారం లేనివని నిరూపిస్తామని పేర్కొన్నారు.

గిరిజనుల అభివృద్ధే ధ్యేయం



ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో అక్టోబర్ 2 తేదీన జరిగే ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నల్గొండ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్గొండ పట్టణంలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి పట్టణ అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కలవకుంట్ల తారక రామారావు వస్తున్నారని తెలిపారు. పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపన చేసిన అనంతరం ఎన్జీ కళాశాలలో ప్రగతి నివేదన సభ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామములో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రతి కార్యకర్త తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలకు సూచించాలన్నారు. ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో సభకు ప్రజలు హాజరయ్యే విధంగా కృషి చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మండల ఎంపీపీ కరీం పాషా, జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, తిప్పర్తి ఎంపీపీ, పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నరాజు, బీర పంకజ్ యాదవ్, మాలే శరణ్య రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, పట్టణపార్టీ అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్, ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, కటికం సత్తయ్యగౌడ్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్యానందించడమే కేసీఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన బీఈడీ కళాశాల నూతనభవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీర పంకజ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, జెడ్పి కోఆప్షన్ మెంబర్ తీగల జాన్ శాస్త్రి, స్థానిక కౌన్సిలర్ రహీం,జిల్లా విద్యాశాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నకిరేకల్
నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రుల పర్యటనకు అడ్డుకుంటారని సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలను శనివారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అంగన్వాడి ప్రతినిధి బృందం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డిలను కలిసి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, సుభాషిని, వెంకటమ్మ లలిత తదితరులున్నారు.

సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-డిండి
డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ గుడి, మారెమ్మ తల్లి గుడి నిర్మాణానికి దాతలు శుక్రవారం విరాళాలు ఇచ్చారు. ప్రతాప్ నగర్ వాస్తవ్యులు జరుపుల సింధు-శంకర్ 1,50,116 రూపాయలు, వడ్త్యా వెంకటేష్ వరుణి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ 2,00116 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతాప్ నగర్ గ్రామం లో బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, మారెమ్మ తల్లి గుడి నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్, జర్పుల లాలు , ఆర్.లోక్య, కే.గణేష్, వి. కుమార్, పి.నరేష్ పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సూపరిండెంట్ పై సస్పెన్షన్ ఎత్తివేసినట్టు వ్యవసాయ శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి శ్రవణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపరిండెంట్ రికార్డులను పూర్తిగా అందజేశారని, కమిషనర్ నుండి మౌలిక ఆదేశాలు అందడంతో సస్పెన్షన్ ఎత్తివేసినట్టు పేర్కొన్నారు.

● మంత్రి సత్యవతి రాథోడ్
నవతెలంగాణ-దామరచర్ల



తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలు గూడాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం 4000 వేల కోట్ల కేటాయించి అభివృద్ధి చేస్తుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. మండలంలోని గాంధీనగర్ నుండి కల్లేపల్లి వరకు రూ 90 లక్షల తో నిమించే బీటీ రోడ్, దామరచర్ల లో రూ4.20 కోట్లతోనిర్మించనున్న గిరిజన బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తండాలను నూతన గ్రామ పంచాయతీల గా ఏర్పాటుచేసి గ్రామాలకు గ్రామాలకు మధ్య బీటీ రోడ్లను ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న వారికోసం పక్క రాష్ట్రాల కంటే తెలంగాణ ప్రభుత్వం అధిక వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ బుచ్చయ్య , డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, జడ్పిటిసి అంగోతు లలిత హాథీరాం, ఎంపీపీ నందిని రవితేజ, ఎంపిటిసి పాచ్యా నాయక్, మండల బిఆర్ ఎస్ ప్రముఖులు, అధికారులు జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, డి.ఎస్.పి, డి ఈ, స్థానిక ఎస్సై, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-డిండి



డిండి మండలం కందుకూరు గ్రామంలో గురువారం రాత్రి గృహిణి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. స్థానిక ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన కుంభం సాయికి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన మాదాసు వెంకటయ్య కుమార్తె లక్ష్మీదేవి (21) గత సంవత్సరం వివాహం జరిగింది. సాయి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ జీవనం గడుపుతున్నారు. గురువారం రోజు లక్ష్మీదేవికి అకస్మాత్తుగా గుబులు వేసి సాయంత్రం 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో భర్తకు ఫోన్ చేసి ఫ్యానుకు ఉరేసుకొన్నది. తండ్రి మాదాస్ వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డిండి ఎస్ఐ సైదులు తెలిపారు.



భీమవరం సూర్యాపేట రోడ్డుపై నాట్లు వేసి నిరసన

నవతెలంగాణ-వేములపల్లి
అసంపూర్తి పనులతో అస్తవ్యస్తంగా ఉన్న భీమవరం సూర్యాపేట రహదారిపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని శెట్టిపాలెం నుండి సూర్యాపేట వరకు 8 సంవత్సరాల క్రితం సుమారు 50 కోట్లతో పనులు ప్రారంభించారన్నారు. కాంట్రా క్టర్లు పనిచేయకుండా అసంపూర్తిగా రోడ్డు పనులు నిలిపివేశారు. ఎన్నోమార్లు స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యేకు ఉన్నత అధికారులకు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లుగా ప్రవర్తిస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కమీషన్ల పేరుతోటి కాంట్రాక్టర్లను మందలిచ్చే పనిలో లేరని దీంతో కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చినట్లు పనులు చేస్తున్నట్లు వాపోయారు. పాలకులు అధికారులు దృశ్యాంచి అసంపూర్తి పనులను పూర్తి చేసి ప్రమాదాలనునివారించాలన్నారు .ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీటీసీ చైతన్య, సిపిఎం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న , డివైఎఫ్ఐ నాయకులు వడ్డగాని సైదులు, దాసరి మల్లేష్ ,సతీష్ రెడ్డి ,మంగమ్మ, పార్వతమ్మ ,మంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా 128వ జయంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతిని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలుగు శాఖ అధ్యాపకులు గంగాధర నరసింహ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పరితపించిన జాషువా కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



మంద కృష్ణ మాదిగ పాదయాత్రను జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్
ఎస్సీ వర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అక్టోబర్ 4 న అలంపూర్ చేపట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ టౌన్‌లోని పిఆర్టీయు భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కార్యవర్గ సమావేశం కందుకూరి సోమన్న మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత మీద కేంద్ర ప్రభుత్వం హామీలు ఇస్తుందే కానీ ఆచరణలో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. నిజంగా బిజెపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి వర్గీకరణ సాధించడానికి మంద కృష్ణ మాదిగ మహా పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. అక్టోబర్ 4 వ తేదీన అలంపూర్ నుండి ప్రారంభం కాబోతున్న ఈ మహా పాదయాత్రను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 4 నుండి నవంబరు 4 వరకూ నెల రోజుల పాటు యాత్ర కొనసాగుతుందని, నవంబరు 4 న లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు గాదె రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ, ఎం ఎస్ పి పర్యవేక్షకులు గోదర్తి జానకిరామయ్య చౌదర, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ మాదిగ, ఎంఎస్పి వనపర్తి జిల్లా ఇంచార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ, నాగర్‌కర్నూల్ జిల్లా ఇంచార్జి బాకారం శ్రీనివాస్ మాదిగ, మేడ్చెల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే నోముల భగత్
నవతెలంగాణ-నిడమనూరు
ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉట్కూరు గ్రామంలో సుమారు రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనం రూ.3 కోట్ల డెబ్బై ఐదు లక్షల వ్యయంతో చేపట్ట బోయే ఉట్కూరు బ్రిడ్జి నిర్మాణ పనులూ రూ.4 కోట్ల తో చేపట్టబోయే నిడమనూరు చింతగుడెం బిటి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలకనుగుణంగా పని చేస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనకు ప్రజలంతా అండగా ఉండి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, మాట్ల రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, చేకూరి హనుమంత రావు, మెరుగు రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని వీర్లుగా ఎన్జీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇటీవల విడుదల చేసిన ఆర్మీ అగ్నివీర్ ఫలితాలలో స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల నుండి 12 మంది విద్యార్థులు అగ్నివీర్లుగా ఎంపియ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులను సాల్లోజు ఉమేష్, కుమార్, వీరబోయిన మధు, రేకులరపు రమేష్, బయ్య మహేష్, కోరే శివ, మల్లికంటి కార్తిక్, దాసరి పవన్, పొలాగోని కార్తిక్, కంగుల కళ్యాణ్, గానుగుంట్ల లాజర్, షైక్ షరీఫ్, సిద్ధు ల ను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ , వెంకటరెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'ముందస్తు అరెస్టులు సరికాదు'

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలో గిరిజన శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన సందర్భంగా శుక్రవారం మండల గిరిజన సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పర్యటనను అడ్డగించాలనే ఆలోచన లేనప్పటికీ తమ సంఘ నాయకులను అరెస్ట్ చేయడం తగదని చెప్పారు. గిరిజనుల సమస్యలు గిరిజన బిడ్డ అయిన సత్యవతి రాథోడ్‌కి విన్నవించు కోవాలని అనుకున్న సందర్భంలో దామరచర్ల గిరిజన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాపా నాయక్, విజయ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు రైతులకు అవసరమైనటువంటి ఎరువులను అందుబాటులో ఉంచి రైతులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో ఆకస్మికంగా హైదరాబాద్ రోడ్లో ఉన్నటువంటి లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ను మరియు పట్టణంలోని ,రైతు సేవ సహకార కేంద్రాన్ని తనిఖీలు చేసి యూరియా ఎరువులకు సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించి స్టాక్ ఎరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు నిర్లక్ష్యం చేయకుండా యూరియా కాంప్లెక్స్ ఎరువులను ఎప్పటికప్పుడు ఈపాస్ యంత్రం ద్వారా వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు ఖరీఫ్ సాగుకు అవసరమయ్యేటటువంటి ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని షాప్ నిర్వాహకులు ఎరువుల కొరత సృష్టించకుండా క్రయవిక్రయాలు జరపాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నామానాయక్ తండ గ్రామానికి చెందిన వడ్త్యా దీక్షిత పదిరోజుల క్రితం ఘట్ కేసర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడింది. పస్నూరు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి పోగుల వెంకట్‌రెడ్డి విషయాన్ని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో చిన్నారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఆయన 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నామానాయక్ తండ సర్పంచ్ రామావత్ సుగుణ బాబురావు, గ్రామ శాఖ అధ్యక్షులు వడ్త్యా జగన్, మండల యస్టీ సెల్ నాయకులు వడ్త్యా నరేష్, ఇంకా దేపావత్ రవి, వార్డు సభ్యులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వక్ఫ్ ఆస్తుల స్వాధీనం

నవతెలంగాణ -మిర్యాలగూడ

నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను శనివారం వక్ఫ్ బోర్డు అధికారులు స్వాధీనం చేసుకొనున్నారు. ఇందుకు సంబందించిన ఉత్తరువులను శుక్రవారం వక్ఫ్ బోర్డ్ జారీ చేసింది. మిర్యాలగూడ లోని కుండల బజారు లోని ఆశర్ ఖానా కాంప్లెక్స్ ఇస్లాం పురం లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం కాంప్లెక్స నిర్వహణ అద్దె బకాయిల్లో అవకవతకలు గుర్తించిన అధికారులు ఇటీవల విచారణ చేశారు. అవినీతి జరిగినట్లు నిర్ధారించిన అధికారులు ఆస్తులను స్వాధీన పర్చుకుంటున్నట్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సదరు ఆస్తులను అధికారికంగా తమ స్వాధీనం లోకి తీసుకోనున్నారు. అవినీతి కి పాల్పడిన కమిటీ సభ్యుల పై శాఖ పరమైన చర్యలు తీసుకొనున్నట్లు సమాచారం.

వైరల్ జ్వరాల పట్ల డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓకు షోకాజ్ నోటీసులు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో వైరల్ ఫీవర్స్, డెంగ్యూ జ్వరాలపై డాక్టర్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్ల లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డెంగ్యూ జ్వరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా పరిధిలోని పీహెచ్సిలు, బస్తీ దవాఖానల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. డెంగీ కేసులు నమోదవుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తమతంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందించడం, వ్యాధులు ప్రబలకుండా చర్యలను ముమ్మరం చేయాలన్నారు.

దవాఖానల్లోనే ఏర్పాట్లు...

బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దవాఖానల్లో సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్యాధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు. డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేయడం, దోమల నివారణకు ఎంటమాలజీ విభాగంతో పాటు మునిసిపల్, పంచాయతీ సిబ్బందితో కలిసి యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. డెంగ్యూ కేసుల వివరాలను మండలాల వారీగా అడిగి



తెలుసుకున్నారు. మిర్యాలగూడ డిప్యూటీ డిఎంహెచ్ఓ తన పరిధిలోని ఏరియా ఆసుపత్రులలో పర్యటించి మానిటరింగ్ చేయనందుకుగాను షోకాజు నోటీసు జారీ చేయాలని డీఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య మహిళా చెక్ అప్‌లు జరిగేలా సర్క్యులర్ జారీ చేయాలని డిపిఓను జడ్పీ సీఈఓను ఆదేశించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పరిధిలో ఆంటీ లార్వా, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డీపీవోను, డి ఎం హెచ్ ఓను ఆదేశించారు. చండూరులో పీహెచ్సి ప్రారంభానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ కొండల్ రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు , డిసిహెచ్ఎస్ డా. మాతృ, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనీస అవసరాలు తీర్చడమే అభివృద్ధి

నవతెలంగాణ-నకిరేకల్

అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేయడమే కాదు, ప్రజల కనీస అవసరాల తీర్చడమని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి పేర్కొన్నారు. శనివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడిచిన తొమ్మిదేండ్లలో అధికార బీఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గాన్నీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారని విమర్శించారు. రోడ్ల విస్తరణ పేరుతో పేదల ఇండ్లను, వ్యాపార, వాణిజ్య భవనాలను కూల్చివేసి కనీసం పరిహారం చెల్లించలేదని తెలిపారు. అభివృద్ధి అంటే రోడ్ల విస్తరణ ఒక్కటే కాదని, ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, ఉండటానికి ఇండ్లు, మూడు పూటలా కడుపునిండా తిండి, ఉపాధి కల్పించడమన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు మామిడోజు వెంకన్న, చెరుకు సైదులు, బండారు వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు



సాగర్‌ను సందర్శించిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పాట్నా హైకోర్టు న్యాయమూర్తి రాజీవ్ రంజన్ ప్రసాద్ కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్‌ను శుక్రవారం సందర్శించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు మిర్యాలగూడ ఆర్డీవో బీ. చెన్నయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆపైన బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనాలను సందర్శించి మహస్తుపాన్ని వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితో పాటు పెద్దవుర తాసిల్దార్ సరోజ పావని, ప్రోటోకాల్ డిప్యూటీ తాసిల్దార్ శరత్చంద్ర, నిడమనూరు కోర్టు నాజీర్ అంజయ్య, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్, సిబ్బంది కాలిక్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని నెల్వాలపల్లీ గ్రామపంచాయితీ పరిధిలో గల డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన వారికి అందించాలని తాసిల్దార్‌కు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, దేవరకొండ అసెంబ్లీ కో కన్వీనర్ కొండటి మది యాదవ్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్వాలపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ్ల నగేష్, బీజేపీ బూత్ అధ్యక్షుడు తుల్ల రామకృష్ణ, అంగిరేకుల మధు, తుళ్ల రాజు, గార్లపాటి కృష్ణయ్య, గజ్జల మల్లారెడ్డి, తూళ్ళ సైదులు, పగిల్ల శ్రీను, తుళ్ళ రాంబాబు, తుల్లా మల్లయ్య, అర్హులైన 50 కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదములు

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండల కేంద్రానికి ఒక కోటి 43 లక్షల రూపాయలతో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకుగాను గట్టుప్పల మండల ప్రజల తరపున జడ్పిటిసి కర్నాటక వెంకటేశం, గ్రామ సర్పంచ్ కుమారి ఈడెం రోజా, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ బిల్డింగ్ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి మంత్రులు జగదీశ్ రెడ్డి కి కేటీఆర్ కి హరీష్ రావు కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని ప్రభుత్వ మండల కార్యాలయాలు ఒక్కొకటిగా ఏర్పాటు జరుగుతాయని గతం లో ఎలక్ట్రిసిటీ ఏఈ నీ కూడా మన మండలానికి నియమించారని గుర్తుచేశారు. ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ పొరెడ్డి ముత్తి రెడ్డి, మదగాని రమాశంకర్, కర్నాటి గణేష్, చేరిపల్లి రమేష్ పాల్గొన్నారు.



ఈకేవైసీ త్వరగా పూర్తి చేయండి

నవతెలంగాణ-చండూరు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం లో మండల రేషన్ డీలర్ల సమాజంలో తాసిల్దార్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డు దారులు ఈ కే వై సీ చేపించడంలో మండలం యొక్క ప్రగతి పై న మండల రేషన్ డీలర్లకు తగిన ఆదేశాలు, పలు సలహాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ.రవీందర్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ బి.వరప్రసాద్,సీనియర్ అసిస్టెంట్ ఏ.సైదులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

కులం పేరుతో దూషిస్తూ,మానసికంగా వేధిస్తూ,అక్రమ కేసులు పెట్టిస్తున్నటువంటి మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎరుకల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి రమేష్, జిల్లా నాయకులు మానుపాటి యాదయ్య, మానుపాటి నరసింహ, కొండ్రెడ్డి దానయ్య, రాములు, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.